
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి ®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:173 హైదరాబాద్, బుధవారం, 8 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00




## ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..

## ప్రకటించిన ఈసీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీ కి ఒకే విడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు.

ఢిల్లీ ఎన్నికల తేదీలివే..

నోటిఫికేషన్ విడుదల : జనవరి 10

నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ: జనవరి 17

నామినేషన్ల పరిశీలన : జనవరి 18

నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ : జనవరి 20

పోలింగ్ తేదీ : ఫిబ్రవరి 5

ఓట్ల లెక్కింపు : ఫిబ్రవరి 8

ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది తొలి ఓటర్లు ఉన్నట్లు సీఈసీ తెలిపారు. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.

ఈవీఎంలపై ట్యాంపరింగ్ ఆరోపణలపై ఈసీ స్పష్టత..

ఈ సందర్భంగా ఈవీఎం ట్యాంపరింగ్, ఓటర్ల జాబితాలో అవకతవకలు అంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టతనిచ్చారు. "ఓటింగ్‌లో మనం కొత్త రికార్డులు సృష్టిస్తున్నాం. మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. త్వరలోనే దేశంలో ఓటర్ల సంఖ్య 100కోట్లను దాటనుంది. అయితే, ఎన్నికల ప్రక్రియపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఓటరు జాబితాను సిద్ధం చేసే ప్రతి దశలో రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఇది పూర్తిగా పారదర్శకమైన ప్రక్రియ. ఓటరు జాబితాలో పేర్ల చేరిక, తొలగింపులకు సంబంధించి విధివిధానాలను పాటిస్తున్నాం. ఇందులో అవకతవకలకు ఆస్కారం లేదు" అని రాజీవ్ కుమార్ వెల్లడించారు.

ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం లేదని కోర్టులు ఇప్పటికే 42 సార్లు తీర్పులు చెప్పాయని సీఈసీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్యాంపరింగ్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతంలో భారీ మార్పులు ఉంటున్నాయంటూ చేస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. పోలింగ్ శాతాన్ని ఎవరూ మార్చలేరన్నారు.

## భాజపా కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి.. తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ

హైదరాబాద్: భాజపా కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడిని టీపీసీసీ తీవ్రంగా పరిగణించింది. యూత్ కాంగ్రెస్ నేతలను పిలిచి మందలించనున్నట్లు తెలుస్తోంది. యూత్ కాంగ్రెస్ ఇలా ఒక రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రియాంక గాంధీపై భాజపా నేతలు చేసిన వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని, అయితే.. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన ఉండాలని ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. భాజపా నేతలు కూడా ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.



శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా భాజపా నాయకులు సహకరించాలని కోరారు.

## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం.. ఆస్పత్రిలో చేరిక

పట్నా: బీపీఎస్‌సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ (%ుాతీఖుంష్త్రుఖ ఖఱంష్త్రశీ%) చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష ( )ను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్( నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ ( జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రశాంత్ కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి.. కోర్టు ముందు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో ప్రశాంత్ దాన్ని తిరస్కరించారు. దీంతో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు షరతులు లేని బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. పోలీసులు దీక్షను భగ్నం చేసిన అనంతరం తనను ఎక్కడికి తీసుకువెళ్తున్నారనే విషయం తెలియజేయలేదని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే కూర్చోబెట్టి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టు నుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.



## ప్రియాంక గాంధీపై వ్యాఖ్యలు చేస్తే..

## భాజపా ఎందుకు ఖండించలేదు?: భట్టి విక్రమార్క

ఖమ్మం: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీకి చెందిన భాజపా నేత రమేశ్ బిదూరీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల పట్ల గౌరవ మర్యాదలున్న అందరూ ప్రియాంక గాంధీపై చేసిన వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ వ్యవహారంలో భాజపా అగ్రనాయకత్వం క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ మేరకు ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు.



"క్షణికావేశంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు భాజపా కార్యాలయంపై దాడి చేశారని తెలుసుకున్నాను. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో మాట్లాడాను. విషయం తెలియగానే సీఎం, పీసీసీ అధ్యక్షుడు కూడా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా చాలా స్పష్టంగా చెప్పారు. మనది గాంధేయ వాదం.. దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదన్నారు. ఇదే కాదు.. ఏ రకమైన దాడులనూ కాంగ్రెస్ ప్రోత్సహించదు. తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతోంది. ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం మా బాధ్యత.

లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరైనా ఒక్కటే. ఏ పార్టీ అయినా సరే.. ఎక్కడైనా అన్యాయం జరుగుతుందనిపిస్తే ప్రజల్లోకి వెళ్లాలి.. అభిప్రాయాలు వ్యక్త పరచాలి. ఇలాంటి దాడులకు మాత్రం దిగొద్దు. అసలు విషయం తెలుసుకోకుండా భాజపా నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్లమెంట్ సభ్యురాలు, ఒక మహిళపై భాజపా నేత ఇష్టానుసారం మాట్లాడితే.. భాజపా అగ్రనాయకత్వం ఏం చేస్తోంది? తప్పు ఎవరు చేసినా తప్పే.. ఇంత వరకు ఎందుకు ఖండించలేదు?అసభ్యంగా మాట్లాడిన భాజపా నేతను ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సింది" అని వ్యాఖ్యానించారు.

## కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురు..

## క్వాష్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది.



కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది.

గతంలో వాదనలు కొనసాగాయిలా..

ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు

దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్ధార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు.

## పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై దాడి చేస్తారా?: కిషన్‌రెడ్డి



హైదరాబాద్: భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు.పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు.

## ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటే, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకొని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు.

స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించడం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు.

## ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయండి:వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి7:ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతర లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు కావాలని అన్నారు. జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని, పారిశుధ్య నిర్వహణ కు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కూడా ఛైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు.జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి,టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి, ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతిపై మంత్రి తుమ్మల సమీక్ష

హైదరాబాద్ జనవరి 7వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత ఎరిగి పనిచేయాలని హితవు పలికారు. రైతులు, ప్రజా ప్రతినిధుల, మంత్రివర్యుల నుండి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. పరిష్కారంలో జాప్యం పై అసహనం వ్యక్తం చేసారు. అధిక మొత్తంలో సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనం అందేలా వ్యవసాయ యాంత్రికరణను, సూక్ష్మ సేద్య పరికరాలకు మరింతగా ప్రోత్సాహం ఇవ్వాలి. ట్రేడర్లు రైతుల వద్దకు వెళ్ళి కొనేలా రాష్ట్రంలో 3 ఆధునిక మార్కెట్లను అధునాతన హంగులతో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అన్నారు. సంచార భూసార పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీలలో ప్రస్తుతమున్న మౌళిక సదుపాయాల వృద్దికి మరియు కొత్త భవనాల నిర్మాణాలకు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సింది. రైతువేదికల నిర్వహణ



ఖర్చుల నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరములో ఇంకో 1000 రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించాలి. రైతుభరోసా అమలుకు చర్యలు వేగవంతం చేయాలి. సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేకదృష్టి పెట్టాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వచ్చే బడ్జెట్లో ప్రభుత్వ ప్రాధాన్యతలను మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూసేకరణ, సర్వేను అడ్డుకున్న రైతులు

- రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకు రోడ్డు నిర్మాణం
- రంగారెడ్డి జిల్లా కడ్తాల్, కందుకూరు, ఆమనగల్లు మండలాల్లో మార్కింగ్ లు షురూ
- రెవెన్యూ, పోలీస్ శాఖల పరివేక్షణలో మార్కింగ్ పనులు
- కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లిలో సర్వేను అడ్డుకున్న రైతులు
- రెవెన్యూ అధికారులను నిలదీసిన రైతులు

**సమాచారం ఇవ్వకుండా రోడ్డు సర్వే ఎలా చేస్తారని రైతుల మండిపాటు**

ఆమనగల్లు జనవరి 7గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణ మార్కింగ్ పనులు రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో ప్రారంభమయ్యాయి. రావిర్యాల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఫోర్త్ సిటీని కలుపుతూ నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రహదారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేసింది. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, యాచారం మండలం కుర్మిద్ద, కడ్తాల మండలం కడ్తాల్, ముద్విన్, ఆమనగల్లు మండలం ఆకుతో టపల్లి, ఆమనగల్లు రెవెన్యూ గ్రామాల పరిధిలో 554.34 ఎకరాల భూమి రహదారి సేకరణకు అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఓఆర్ఆర్ నుంచి ఆమనగల్లు వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించే గ్రీన్ఫీల్డ్ రహదారి నిర్మాణానికి ఇప్పటికే మొదటి విడత ఇబ్రహీంపట్నం మండలం ఫిరోజ్గూడ, కొంగరకలాన్, మహేశ్వరం మండలం కొంగరకుర్దు, కందుకూరు మండలం లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు, గుమ్మడవెల్లి, పంజాగూడ, మీర్ ఖాన్ పేట గ్రామాల పరిధిలో భూసేకరణ, మార్కింగ్ పూర్తి చేశారు.

## మియాపూర్ లో మేయర్ అకస్మిక తనిఖీలు

హైదరాబాద్ జనవరి 7 చందా నగర్ సర్కిల్ మియపూర్ డివిజన్ లో మంగళ వారం ఉదయం ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ తో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసారు. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పలు సమస్యలను మేయర్ దృష్టికి తెచ్చారు. మేమేరి గార్డెన్ వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని అధికారులను మేయర్ ఆదేశించారు. మక్త చెరువు లేక్స్ లో వ్యర్థాలు ను తొలగించక పోవడం తో రాంకి సంస్థ నిర్వాహకుల పై సిరియస్ అయ్యారు. శానిటేషన్ పై అసంతృప్తి వ్యక్తం చేసారు. శానిటేషన్ మెరుగు పరచాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.

## తాపీ మేస్త్రి దారుణ హత్య

రామచంద్రపురం జనవరి 7 కె. గంగవరం మండలం కూళ్ళ గ్రామం లో సత్తి సువర్ణ రత్నం( 35) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. తాపి మేస్త్రి గా పనిచేస్తున్నసత్తి సువర్ణ రత్నం(శివ )కు అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. మరో తాపి మేస్త్రి మంచాల వెంకట సూర్య చంద్ర పథకం ప్రకారం సువర్ణ రత్నం ను మద్యం సేవించేందుకు కూళ్ళ- పామర్రు రోడ్డు వద్దకు తీసుకెళ్లారు. మద్యం సేవించిన అనంతరం ఇరువురు గొడవ పడి సువర్ణ రత్న పీక ను మంచాల వెంకట సూర్య చంద్ర బ్లేడ్ తో కోసాడు. తరువాత సూర్య చంద్ర సమిపంలో ని పంట పొలంలోఉన్న బురదలో సువర్ణ రత్నం ను ఉబలో తొక్కి పడేసి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పామర్రు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు.. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ..

## డిసెంబర్ 2025 నాటికి టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి

హైదరాబాద్ జనవరి 7మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం నాడు ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పై సమిక్ష జరిపారు. 897 కోట్ల అంచనాలతో ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుంది. 11.53 లక్షల స్క్వేర్ ఫీట్లలో హాస్పిటల్ నిర్మాణం వుంటుంది. 90% నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. ధర్మశాల నిర్మాణం చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. సనత్ నగర్, ఎల్బీ నగర్ టిమ్స్ నిర్మాణాల్లో ధర్మశాల ఉన్నప్పుడు ఇక్కడ ఎందుకు నిర్మించడం లేదని అధికారులను నీలదీసారు.శాఖల మధ్య సమన్వయం లేకనే ఇబ్బందులని అన్నారు. 35 డిపార్ట్మెంట్ సేవలు అందుబాటులోకి వస్తాయన్న అధికారులు వివరించారు. ?24 ఆపరేషన్ థియేటర్స్ ఉన్నాయన్ని అన్నారు. నిర్మాణంలో శాఖల మధ్య సమన్వయం లేక పనులు ఆలస్యం అవడం బాధాకనయని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నారు. అయన 2025 డిసెంబర్ నాటికి ఎట్టిపరిస్థితుల్లో సనత్ నగర్, ఎల్.బీ.నగర్, అల్వాల్ టిమ్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం టిమ్స్ ఆల్వాల్ పనులు త్వరలో పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతులమిదుగా ప్రారంభిస్తాం. టిమ్స్, ఎల్.బీ నగర్ పనులు భూమి సమస్య కారణంగా పనుల్లో జాప్యం జరిగింది. వాస్తవానికి 2021 నిర్మించాలని నిర్ణయించినా.. ఇప్పటి వరకు 27% శాతానికి మించి పనులు కాలేదు. నేను మంత్రి పదవి చేపట్టాక ముఖ్యమంత్రి తో చర్చించి ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నానని అన్నారు.

## ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

విశాఖపట్నం ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ను సందర్శించ నున్నారు. ఈ సందర్భంగా విశాఖ పట్నంలో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొనడంతో పాటు ప్రజ లను ఉద్దేశించి ప్రసంగించనున్నా రు. ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది.పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు.

## స్టీల్ ప్లాంట్ పై ప్రధాని స్పందించాలి

విశాఖపట్నంవిశాఖ పర్యటనకు వస్తు న్న దేశ ప్రధాని నరేంద్రమోడీ స్టీల్ ప్లాంట్ పై స్పందించాలాని వామప క్షాలు డిమాండ్ చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సొంతగనులు కేటాయించేలా మోదీ ప్రకటించేలా స్పష్ట మైన ప్రకటించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేసారు.ఈ మేరకూ వామపక్షపార్టీల ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.గత నాలుగేళ్ళుగా విశాఖ స్టీల్ప్లాంట్ పరిరక్షణకోసం, స్టీల్ప్లాంట్కు సొంతగనులు కేటాయించాలని ఉద్యమం కొనసాగుతున్నా కనీసం మోదీ నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఈ పర్యటనలో మోదీ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలకు పరిహారం అందించిన దిల్ రాజు సిబ్బంది

కాకినాడరాజమండ్రిలో ఈనెల 4వ తేదీన రాంచరణ్ నటించిన గేమ్ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు హాజరై తిరిగివెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాకినాడకు చెందిన ఎ. మణికంఠ,టి.చరణ్ కుటుంబ సభ్యులను సినీ నిర్మాత దిల్ రాజు తరపున ప్రతినిధుల బృందం పరామర్శించారు

# వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు

వరంగల్, జనవరి 7, వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. కాలుష్యంతో పాటు ఖర్చును తగ్గించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ఈ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తుంది. వరంగల్ రీజియన్‌కు మొత్తంగా 112 బస్సులను కేటాయించారు. అందులో ముందస్తుగా 75 వెహికిల్స్ వరంగల్‌కు చేరుకున్నాయి. వాటిని ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్



శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ మంత్రుల బిజీ షెడ్యూల్ కారణంగా ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. సోమవారం నిర్వహించే ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు హాజరవుతారా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందిఆర్టీసీ వరంగల్ రీజియన్ కు కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను మొదటగా వరంగల్-2 డిపోకు కేటాయించారు. ఇక్కడ ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్లు, సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యింది. ఇదిలాఉంటే టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వాటిలో 19 సూపర్ లగ్జరీ, 18 డీలక్స్, 75 ఎక్స్ ప్రెస్ సర్వీసులు ఉన్నాయి.వరంగల్ రీజియన్ కు కేటాయించిన వాటిలో ఇప్పటివరకు 75 బస్సులు హనుమకొండలోని వరంగల్ 2 డిపోకు చేరుకున్నాయి. వీటిలో 19 సూపర్ లగ్జరీ, 16 డీలక్స్, 40 ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. జేబీఎం సంస్థ నిర్వహణలో ఎలక్ట్రిక్ బస్సులు నడవనుండగా.. ఆ సంస్థ డ్రైవర్ల రిక్రూట్మెంట్ బాధ్యతను శ్రీ బాలజీ కన్సల్టెన్సీకి అప్పగించింది. దీంతో డ్రైవర్ల ఎంపిక ప్రక్రియను కొనసాగుతోంది. మొత్తం 112 బస్సులకు 260 మంది డ్రైవర్లు అవసరం కాగా.. ఇప్పటి వరకు 136 మందిని ఎంపిక చేశారు. మిగతా వారిని కూడా తొందర్లోనే నియమించి, ఎలక్ట్రిక్ బస్సులు నడిపించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు కేటాయించిన 112 బస్సులకు మొత్తం 21 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటి పనులు వేగంగా కూడా నడుస్తున్నాయి. ఇప్పటికే ఆరు ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాగా.. వాటికి అవసరమై విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. ఇప్పుడున్న 6 పాయింట్ల ద్వారా 30 నుంచి 35 బస్సులు ఛార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. ఒక్క బస్సు ఛార్జింగ్ పూర్తి చేసుకోవడానికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఒక పిన్ తో ఛార్జింగ్ చేస్తే 2 గంటలు, రెండు పిన్ లతో ఛార్జింగ్ చేస్తే గంట సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా 15 ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం కూడా కొనసాగుతోందని ఆఫీసర్లు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు ముందుగా 86 అలాట్ చేయగా.. ఇటీవల మరో 26 బస్సులు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వరంగల్ రీజియన్ కు కేటాయించిన సంఖ్య 112కు చేరింది. వాస్తవానికి వరంగల్ రీజియన్ లో ఇటీవల కాలం చెల్లిన బస్సులను తొలగించడం, మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్, రూరల్ గ్రామాలకు బస్సు సర్వీసుల పునరుద్ధరణ వల్ల బస్సుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 112 ఈవీ బస్సులను కేటాయించడంతో కొంతమేర కొరత తీరే అవకాశం కనిపిస్తోంది.ముందుగా 75 బస్సులను ప్రారంభించేందుకు హనుమకొండలోని కుడా గ్రౌండ్ (హయగ్రీవాచారి గ్రౌండ్)ను సిద్ధం చేశారు. ఈ మేరకు ఆదివారం వీటిని ప్రారంభించాల్సి ఉండగా.. మంత్రుల షెడ్యూల్ ఖాళీ లేని కారణంగా ఈ కార్యక్రమాన్ని సోమవారానికి వాయిదా వేశారు. మొదట డిసెంబర్ 18న మంత్రి పొన్నం చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేయగా.. ఆ కార్యక్రమం వివిధ కారణాల వల్ల రద్దయ్యింది.ఆ తరువాత డిసెంబర్ 26 న ప్రారంభించాలని చూసినా కలిసి రాలేదు. ఇప్పుడు జనవరి 5న కూడా ఓపెనింగ్ కు అనుకూలంగా పరిస్థితులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సోమవారానికి వాయిదా వేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తయిన తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లా రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీయనున్నాయి.

# కేసులకు భయపడేది లేదు.. తగ్గేదే లేదు



హైదరాబాద్ జనవరి 7,బంజారాహిల్స్ లోని కేటీఆర్ నివాసం వద్ద మాజీ మంత్రి పార్టీ సీనియర్ నేత హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి బోడి గుండు కి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పైన వెనకకిపోము. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలని రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టిన రేవంత్ రెడ్డిని వదిలిపెట్టము. ఈరోజు హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు... విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ గారు విచారణకు సిద్ధమని చెప్పాము. ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. కేటీఆర్ అడుగడుగునా రేవంత్ రెడ్డి తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే ఈ కేసు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటుంది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పైన అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులను ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కోసం కేసులు రేవంత్ రెడ్డి పెడతాడని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు.

తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ అభివృద్ధిని మా పార్టీకి ముఖ్యం . రేవంత్ రెడ్డి ని కూడా ఫార్ములా ఈ కంపెనీ కలిసిన ఇప్పటిదాకా బయట పెట్టలేదని అన్నారు.

రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు... వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి ఈ కేసు. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన ఎన్ని రకాల కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడిన తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న మేము ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్ గారి పెట్టిన కేసులు కానీ పార్టీ నేతల పైన పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. ఆయన ముఖ్యమంత్రిగా మాకు అధికారుల పైన కోర్టుల పైన విసం ఉన్నది కానీ రేవంత్ రెడ్డి పైన లేదు. కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

కానీ హైకోర్టు చెప్పింది కేవలం విచారణ మాత్రమే చేయమని, విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు తూఫెల్ కేసు. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్ళం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టై కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్ కోకి రూపాయి లబ్ధి చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్కో కంపెనీ ఫార్ములా అయ్యే నిర్వహణలో భారీగా నష్టపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితమని అన్నారు.

# బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి

# పలువురికి గాయాలు

హైదరాబాద్ జనవరి 7, ( బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ కార్యాలయం పై దాడికి దిగిఆరు. ప్రియాంక గాంధీ పైన బిజెపి ఎంపీ చేసినటువంటి వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమం చేపట్టారు. ఒకవైపు రాళ్లు మరోవైపు కర్రలతో కాంగ్రెస్ బీజేపీ కార్యకర్తల ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. రాళ్లు విసరడం తో ఓ బిజెపి కార్యకర్తకు తలకు గాయం అయింది. ప్రియాంక గాంధీ పై చేసిన అనిచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే లేదంటూ హెచ్చరించారు.

మరోవైపు ఇది ప్రజాస్వామ్యంలో సరైనది కాదని బీజేపీ విమర్శలు చేసింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పోలీసులతో కుమ్మక్కై బీజేపీ కార్యాలయం పై దాడికి చేసిందని విమర్శలు చేసింది. సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డి ప్రజల మన్నలను పొందాల్సిద్ది పోయి బిజెపి కార్యాలయం పై దాడి చేయడం సరైనది కాదని పార్టీ నేత ఎండల లక్ష్మీనారాయణ అన్నారు. పోలీసులు, కాంగ్రెస్ కుమ్మక్కై బీజేపీ కార్యాలయం పైన దాడి చేశారని, మేము తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ప్రజాక్షేత్రంలో తిరగలేరని హెచ్చరించారు.

# నిరసనల మధ్యే రైల్వే లైన్ పనులు

ఖమ్మం. జనవరి 7, ( మూడో రైల్వే లైన్‌కు సంబంధించి ఖమ్మం రైల్వేస్టేషన్‌తో పాటు ఖమ్మం రైల్వేమార్గంలోని పలు ప్రాంతాల్లో పనులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. పనుల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ మార్గంలో నడిచే దాదాపు 50కి పైగా రైళ్లను సైతం ఈనెల 9 వరకు తాత్కాలికంగా నిలిపేసి, పనులు చేపడుతున్నారు. ఖమ్మంలె చేపట్టిన మూడో రైల్వే లైన్ పనుల్లో అంతరాయం లేకుండా రైల్వే ఉన్నతాధికారులతో పాటు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ నిత్యం పర్యవేక్షిస్తున్నారు.రైల్వే లైన్ విస్తరణ కోసం కావాల్సిన భూమిని సేకరిస్తున్నారు. ఇందుకు సంబంధించి మురుగు కాల్వల నిర్మాణం కూడా చేపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మురుగు కాల్వను కూడా మరింత వెడల్పు చేస్తున్నారు. నగరంలోని స్టేషన్ నుంచి మామిళ్లగూడెం, సారథినగర్, బైపాస్‌రోడ్డు ఏరియా, శ్రీనివాసనగర్ సమీప ప్రాంతాల్లో పనులు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.వాహనాలను వేరే మార్గంలో మళ్లించినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదు. నగరంలోని 36, 37 డివిజన్ల పరిధిలో పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ పనులతో పాటు ఇంటర్ లాకింగ్, విద్యుద్దీకరణ, మురుగు కాల్వల నిర్మాణం తదితర పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ కోసం భూసేకరణ కార్యక్రమం కూడా జరుగుతోంది. మధిర, ఎర్రుపాలెం, మోటమర్రి తదితర స్టేషన్లలోనూ పను లు జరుగుతున్నాయి. అయితే ఎర్రుపాలెం ప్రాంతంలో పనులు ఇప్పటికే పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. ఖమ్మం, మధిరలో ఇంకా భూసేకరణ పూర్తి కాలేదు.భూసేకరణ పూర్తయితే మరింత వేగంగా పనులు జరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖమ్మం, మధిర



పట్టణంలో ఇళ్ల యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో కొంత వివాదం నెలకొంది. పలువురు కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఇండ్లు కోల్పోయిన వారికి స్థలాలు, పరిహారం విషయంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మూడో లైన్ కోసం దాదాపు 126 ఎకరాల వరకు అవసరం ఉందని అధికారులు తేల్చారు.విలువైన భూము లు కోల్పోతుండడంతో రైతులు పరిహారం విషయంలో ససేమిరా అంటున్నారు. చింతకాని, నాగులవంచ,అనంతసాగర్ తదితర ప్రాంతాల్లో విలువైన భూములను రైతులు కోల్పోతున్నారు. ఖమ్మం నగరంలో నర్తకి థియేటర్, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింది ప్రాంతం, సారథినగర్, బుర్హాన్‌పురం తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున ఇళ్లు తొలగించాల్సి ఉంది. మెరుగైన పరిహారం చెల్లించి, భూసేకరణ జరపాలని బాధితులు ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

# రహదారి భద్రత మాసోత్సవాల్లో

# పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

బాన్స్ వాడజనవరి 7,రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం బాన్సువాడ పట్టణంలో పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లు నడిపే వారు సీట్ బెల్టు ధరించాలని సూచించారు. ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాల్లో మానవ తప్పిదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. రహదారి భద్రతపై విద్యార్థులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీ సురేష్ శెట్కర్, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, కాంగ్రెస్ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ లో హైడ్రా కమిషనర్ పర్యటన

హైదరాబాద్ జనవరి 7,0జూబ్లీహిల్స్ నందగిరి హిల్స్ ను అనుకొని ఉన్న గురు బ్రహ్మ నగర్ బస్తీనీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిసి పర్యటించారు. బస్తీకి కాలనీకి మధ్యలో ఉన్న పార్కు స్థలం గత కొద్దిరోజులుగా వివాదాస్పదంగా ఉండడంతో హైడ్రా కమిషనర్ ఇక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కాలనీవాసులతో వేరువేరుగా స్థానికంగా ఉన్న పరిస్థితులను తెలుసుకున్నారు. బస్తీకి సంబంధించిన ఒక ఎకరా 25 గుంటల స్థలం ఉందని బస్తివాసులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు . కొంతమంది వ్యక్తులు బస్తీ మొత్తం మారే అంటూ క్లైమ్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కమిషనర్ను కోరారు. త్వరలోనే ఇక్కడ సర్వే చేసి స్థానికులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కొంతమంది కబ్జాదారులు బస్తీని ఆనుకొని ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారి నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు.


# ఫిష్ మార్కెట్ ను సరైన హంగులతో నిర్మాణం చేపట్టాలి

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన మత్స్య సహకార సంఘం నాయకులు

మంథని జనవరి 7,మంథని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసే నాన్ వెజ్ మార్కెట్లో ఫిష్ మార్కెట్ ను సరైన హంగులతో నిర్మాణం చేపట్టాలని మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్,ఇతర మత్స్య సహకార సంఘం నాయకులు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు.

మంథని మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా నూతన నాన్ వెజ్ మార్కెట్ ను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టినటువంటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో మత్స్యకారుల కొరకు ఫిష్ మార్కెట్ కలిగి ఉన్నందున కొంత మంది మత్స్య కారులు ఉపాధి పొందుతున్నారని,ఇప్పుడు ఏర్పాటు చేయబోయే నూతన నాన్ వెజ్ మార్కెట్ లో తిరిగి ఫిష్ బిల్డింగ్ ఏర్పాటు చేసి మార్కెట్లో మరిన్ని సదుపాయాతో షెటర్స్ పెంపుదల చేయాలని, అలాగే మంథని నుండి వివిధ ప్రాంతాలకు చేపలు ఎగుమతి జరిగే విధంగా ప్రణాళిక బద్ధంగా ఆలోచన చేయాలని మత్స్యకారులందరి తరపున మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ కోరారు.

దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి అనుకున్న దానికి పదింతలు ఎక్కువగా మత్యకారులకు అభివృద్ధి ఉంటుందని హామీ ఇచ్చారు. బోయిన్ పేట్ బ్రిడ్జి కట్ట నుండి లక్ష్మీ దేవర టెంపుల్ కట్ట వరకు చెడిపోయిన రోడ్డును



పునరుద్ధరించాలని అడగడంతోనే మున్సిపాలిటీ యంత్రాంగానికి వెంటనే దిశానిర్దేశం చేసి త్వరితగతన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు మత్స్యకారుల అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం నాయకులు పోతరవేని అర్జున్, సబ్బని సమ్మయ్య,నరెడ్ల కిరణ్, గుండా సాగర్, సిలివేరి భూమయ్య, డిష్ రాజు, జడిగల లక్ష్మణ్ మత్స్య సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ కార్ రేస్.. ఏపీలో సోదాలు

అమరావతి జనవారి 7తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు ఇవాళ(మంగళవారం) ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏస్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు.మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారుల బృందం తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏసీబీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చలమశెట్టి సునీల్‌కు చెందిన గ్రీన్కో అనుబంధ సంస్థ అని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. చలమశెట్టీ సునీల్ జన్మస్థలం కృష్ణా జిల్లా మచిలీపట్నం. సునీల్ తల్లి వెంకటలక్ష్మి గతంలో బందర్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ నుంచి ఉదయాన్నే ఏసీబీ బృందం అధికారులు వచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకే తాము సోదాలు చేస్తున్నామని తెలంగాణ ఏసీబీ అధికారులు తెలిపారు.

# గులాబీ కమలంగా మారుతుందా...

హైదరాబాద్, జనవరి 7,పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత మార్పులపై దృష్టి పెట్టింది. భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రణాళికలను రూపోందించడంపై ఫోకస్ చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 90 అంటూ.. తొంబై స్థానాలు సాధించడమే లక్ష్యంగా, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో మందుకు వెళ్లిన కాషాయ పార్టీ కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితం అయ్యింది. సేమ్ సీన్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రిపీట్ అయ్యింది.వికసిత్ భారత్ లక్ష్యంగా, ఫిర్ ఎక్ బర్ మోడీ నినాదంతో, తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో డబుల్ డిజిట్ స్థానాలు సాధించే దిశగా ఎన్నికల బరిలో దిగిన బీజేపీ ఎనిమిది స్థానాలకు పరిమితం అయ్యింది. అదటుంచుతే ప్రస్తుతం గత ఎన్నికల లక్ష్యాలను, గెలుపోటములపై సంస్థాగతంగా అంతర్మధనం చేసుకునే పనిలో పడింది ఆ పార్టీ.. అంతేకాదు భవిష్యత్తులో బలోపేతం అయ్యే మార్గాలను అన్వేషించడంపై కూడా ఫోకస్ పెడుతోందంట.రాష్ట్రంలో ఎన్నికలు గడిచి ఏడాది పూర్తయింది. ఇక వచ్చే నాలుగేండ్లలో ఎదురయ్యే సవాళ్లను ఎదురుకునేందుకు కమలదళం వ్యూహాలను రచిస్తోంది. గత ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను సాధించనప్పటికి ఎనిమిది పార్లమెంట్ స్థానాలను సాధించడంతో ఆ పార్టీలో కొంత ఉత్సాహం కనిపిస్తుంది. అదే జోష్ రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు నడిపించగలిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని నిలబెట్టోచ్చని, కచ్చితంగా రాష్ట్రంలో బలమైన పార్టీగా ఎదుగొచ్చనే అంచనాలలో కాషాయ దళాలున్నట్టు తెలుస్తోంది.అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని మార్పులు చేసే ప్రయత్నంలో పార్టీ వర్గాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి, బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీ ఎన్నికలు జరుపుకుంటుంది. బలమైన నేతలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పేందుకు అధిష్టానం ప్రయత్నం చేస్తోంది.దేశంలో, రాష్ట్రంలో బలమైన శక్తిగా నిలబడాలంటే బలమైన నేతను అధ్యక్ష పదవిపై ఉంచాలనే యోచనలో అధిష్టానం ఉందంట. అందులో భాగాంగనే తెలంగాణలో అధ్యక్ష్య పీఠాన్ని బలమైన సామజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని అధిష్టానం




చూస్తున్నప్పటికి, ఆ పదవికి మాత్రం డిమాండ్ చాలా ఉంది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం అరడజను మంది నేతలకు పైగా పోటీ పడుతూ ఎవరికి వారే తమతమ ధీమాను వ్యక్తపరుస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఆ క్రమంలో అధిష్టానం అధ్యక్ష పీఠం ఎవరికి కట్టబెడుతోందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మాసం చివరి కల్ల అధ్యక్ష ఎంపిక ప్రక్రియ పూర్తి నూతన అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. అధ్యక్ష ఎన్నిక, నియామకం అనంతరం రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానినికి ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలను ప్రోత్సహించాలని కాషాయ నేతలు భావిస్తున్నారంట.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ను గ్రౌండ్ లేవల్లో ఖాళీ చేయడానికి కాషాయ నేతలు స్కెచ్ గీస్తున్నారంట. అందుకే ప్రధానంగా బీఆర్ఎస్ ను టార్గెట్ చేసుకుని భవిషత్తుకు మార్గాలు వేసుకోవాలనే యెచనలో కాషాయ నేతలున్నట్టుగా తెలుస్తోంది. అంతేకాదు వచ్చే స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని, మంచి మేజారిటీ స్థానాలు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. మొత్తం మీద గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను అందుకోనప్పటికి? ఊహించని దానికంటే ఓటింగ్ పర్సెంటేజీని పెంచుకొని జోష్ మీదున్న కాషాయ నేతలు ఆ దిశగా ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# ఉగాది నుంచి రేషన్ కార్డులకు సన్నబియ్యం

నల్గోండ, జనవరి 7, తెలంగాణలో మరో ఎన్నికల హామీ అమలు దిశగా రేవంత్‌రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. రేషన్‌కార్డు లబ్ధిదారులందరికీ సన్నబియ?యం అందజేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పుడు అందజేస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం అందజేయనున్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై అదనంగా మరో 1500 కోట్ల భారం పడనుంది.తెలంగాణలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం అందనున్నాయి. పేదలకు రూపాయికే కిలో బియ్యం అందజేస్తున్నా...ప్రజలెవ్వవరూ వాటిని తినడం లేదు. కొందరు కనీసం బియ్యం తీసుకోకుండా రేషన్ దుకాణాల్లోనే ఆ మేరకు డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం ఏమాత్రం తినడానికి పనికిరావని ప్రజలు చెబుతున్నారు. దీంతో ఆ బియ్యం వివిధ మార్గాల ద్వారా కాకినాడ, చెన్నై పోర్టులకు చేరి అక్కడి నుంచి విదేశాలకు తరలిపోతోంది. దీంతో పేదలకు సన్నబియ్యమే సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ముందుగానే కసరత్తు ప్రారంభించిన సర్కార్....ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు పెద్దఎత్తున సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించింది. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు సైతం ఈసారి సన్న వడ్లు పండించారు.రాష్ట్రంలో మొత్తం 89.60 లక్షల మంది రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరందరికీ బియ్యం పంపిణీ చేయాలంటే నెలకు 2 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతుంది. ఏటా 24 లక్షల టన్నుల సన్న బియ్యం కావాలని అధికారులు అంచనాలు రూపొందించారు. మొత్తం 2.81 కోట్ల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యంపై రాష్ట్రప్రభుత్వం 3వేల600 కోట్ల సబ్సిడీ భరిస్తుండగా... సన్నబియ్యంతో పంపిణీతో మరో 1,500 కోట్లు భారం పెరిగే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డుల కోసం సుమారు 20 లక్షల మంది ఎదురుచూస్తున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది నుంచే పేదలందరికీ రేషన్‌కార్డులపై



ఉచితంగానే సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే కొత్త రేషన్ కార్డుల కోసం 20 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా..వారిలో కనీసం 10 లక్షల మందికి కార్డులు ఇవ్వనున్నట్లు సమాచారం. దొడ్డు బియ?యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలు ఉపయోగంతోపాటు వరి ధాన్యం పండించే రైతులనూ ఆదుకోవచ్చని సర్కార్ భావిస్తోంది. అలాగే రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.బియ్యం బ్లాక్ మార్కెటింగ్‌కు కళ్లెం వేయవచ్చని అంచనా వేస్తోంది. సన్నబియ్యం సేకరణకు కిలోకు 55 రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో 36 రూపాయలు కేంద్రం భరిస్తుండగా...మిగిలిన నిధులు రాష్ట్ర ప్రభుత్వమే సర్దుబాటు చేయాల్సి ఉంది. సంక్రాంతి కానుకగానే పేదలకు సన్నబియ్యం పంపిణీకి సర్కార్ ఏర్పాట్లు చేయగా....రైతుల నుంచి సేకరించిన సన్న వడ్లు కనీసం రెండు నెలలైనా నిల్వ చేస్తేనే బాగుంటాయని...ఇప్పటికిప్పుడు కొత్త బియ్యం అందజేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని అధికారులు సీఎంకు సూచించారు. దీంతో ఉగాది నాటికి బియ్యం సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యోచిస్తోంది

# అడ్డంగా బుక్కైన కేటీఆర్

హైదరాబాద్, జనవరి 7 పార్ములా ఈ కారు రేసులో కీలక విషయాలు బయటపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. రేసు నిర్వహించిన గ్రీన్ కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు కోట్లాది రూపాయల లబ్ది చేకూరినట్టు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ. 41 కోట్లు లబ్ది చేకూరినట్టు తేల్చింది. దీంతో ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం మరో మలుపు తిరిగింది.ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఏసీబీ విచారణకు డుమ్మా కొట్టారు మాజీ మంత్రి కేటీఆర్. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన విషయాలు బయటపెట్టింది. ఫార్ములా- ఈ రేస్ నిర్వహించిన గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్లాది రూపాయల లబ్ధి చేకూరిందని తేల్చేసింది.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ. 41 కోట్లు చెల్లించింది గ్రీన్ కో సంస్థ. బీఆర్ఎస్ పార్టీకి గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు ఏకంగా 41 సార్లు ఎన్నికల బాండ్ల రూపంలో ముడుపులు చెల్లించింది. ఆ జాబితాను బయటపెట్టింది ప్రభుత్వం.రేస్‌కు సంబంధించిన చర్చలు మొదలైనప్పటి నుంచి బాండ్లను కొనుగోలు చేసింది గ్రీన్ కో సంస్థ. 2022 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య ఆయా బాండ్లను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిసారి కోటి విలువ చేసే బాండ్లు కొనుగోలు చేసింది గ్రీన్ కో కంపెనీ.ఈ వ్యవహారానికి కౌంటర్ చేయలేక బీఆర్ఎస్ తర్జనభర్జన



పడుతోంది. చివరకు మీడియా చిట్ చాట్‌లో కొన్ని విషయాలు బయటపెట్టారు కేటీఆర్. గ్రీన్ కో ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది 2022 ఏడాది మాత్రమేనని చెప్పిన ఆయన, ఫార్ములా- ఈ రేసు జరిగింది 2023లో జరిగిందన్నారు. గ్రీన్ కో సంస్థ ఎలక్టోరల్ బాండ్లు కాంగ్రెస్, బీజేపీకి కూడా ఇచ్చిందని చెప్పే ప్రయత్నం చేశారు.పార్లమెంట్ ఆమోదించిన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం అవినీతి ఎలా అంటారన్నది కేటీఆర్ మాట. తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టిన వివరాలతో బీఆర్ఎన్ మరింత ఇరుకున పడిపోయినట్టు కనిపిస్తోంది. ఈ కేసు నుంచి కేటీఆర్ బయటపడడం కష్టమనే వాదన మరింత బలంగా మారిందని అధికార పార్టీ నేతల మాట.

# ఆత్మీమ భరోసా సర్వే షురూ...

నిజామాబాద్, జనవరి 7, ( రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. దీన్ని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పంట పొలాల్లో ఉపగ్రహ సర్వే చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతులకు వీలైనంత ఎక్కువ సాయం చేసేందుకు అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పథకాలు ప్రకటించి అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది. తాజాగా.. యాసంగి సీజన్ పంటల సాగు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. అందులో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నమోదు చేస్తారు.ఈ ప్రక్రియ అతి వేగంగా జరగలాని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీన్ని ఈ నెల 6న ప్రారంభించి.. 8వ తేదీలోగా పూర్తి చేయాలని వ్యవసాయశాఖ నుంచి జిల్లాలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సర్వే చేస్తున్న సమయంలో ఏవైనా సమస్యలు వస్తే.. ఉన్నతాధికారులను సంప్రదించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు పొలాల బాటపట్టారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా పథకం అమలులో భాగంగా.. ఈ సర్వే చేస్తున్నట్లు అధికారుల్లో చర్చ జరుగుతోంది. సాగయ్యే భూములకే పథకాన్ని వర్తింప చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది..శాటిలైట్ సర్వే ద్వారా.. ప్రత్యేకంగా మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తారు..రైతు పేరు, సర్వే నెంబరు, ఏ పంటలు వేశారు.. ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగుచేశారు అనే వివరాలు సేకరిస్తారని అధికారులు చెబుతున్నారు.పంటలు సాగుచేయని భూమి సర్వే నెంబరు, దాని విస్తీర్ణం వంటి వివరాలను కూడా నమోదు చేయాలని.. వ్యవసాయ శాఖ సూచించింది.ఈ సర్వేకు సంబంధించిన యాప్ అందుబాటులోకి వచ్చిన వెంటనే పంటల వివరాలు నమోదు చేసేందుకు.. క్షేత్రస్థాయి ఉద్యోగులు సిద్ధం అవుతున్నారు.రాష్ట్ర వ్యవసాయశాఖ నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకే సర్వే చేస్తామని.. డివిజన్, మండల స్థాయి అధికారులు చెబుతున్నారు.

గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఏడాదికి రూ.10 వేలు ఇస్తే.. ఈ ప్రభుత్వం రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ ప్రకటించారు.తెలంగాణలోని తండాలు, మారుమూల గ్రామాల్లో ఉన్న భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు.. ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని నామకరణం చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారుభూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం చేయడం హర్షణీయమని.. రైతు కూలీలు అంటున్నారు. ఎలాంటి ఆంక్షల్లేకుండా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నారు.

# కేసును కేటీఆర్ ఫేస్ చేయాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

బాన్సువాడ జనవరి 7బాన్సువాడలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రెస్ మీట్ నిర్వహించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. తప్పు చేయలేనప్పుడు కోర్టుకు ఎందుకు వెళ్లాడు. కేసును కేటీఆర్ ఫేస్ చేయాలి. ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించాలి, హాజరు కావాలి. బీఆర్ఎస్ నాయకులు.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలు కావడంతో వారి ఆశలు అడియాసలు అయ్యాయి. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని అన్నారు. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలగానే మిగిలిపోతుంది. అధికారం కోల్పోయామనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు. రాజకీయ లబ్ధి కోసం గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.

తెలంగాణను ఇచ్చిన పార్టీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారు. ??దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీయే శ్రీరామ రక్ష. ??తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. త్వరలోనే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఏ పాలకులు చేయని అప్పులను చేశారు. ??గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసింది. అసలు, వడ్డీ కలిపి నెలకు రూ. 6500 కోట్లు చెల్లిస్తున్నాం. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదు. బీఆర్ఎస్ పాలనలో ప్రగతి భవన్ , సచివాలయం లోనికి పోలేని పరిస్థితులు ఉండేవి. ఇవాళ ప్రజలు స్వేచ్ఛగా మంత్రులను, అధికారులను కలుస్తున్నారని అన్నారు.

# రిజర్వేషన్లు మారితే ఏంటీ...

మహబూబ్ నగర్, జనవరి 7, మరో 9 రోజుల్లో మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం ముగియనుండడంతో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార, ప్రతి పక్ష పార్టీలు దృష్టి పెట్టాయి. గత ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం తో గ్రామాల్లో ప్రత్యేక పాలనను ప్రభుత్వం కొనసాగిస్తుంది. దీంతో పాటు మండలం వ్యవస్థ ఎంపిటిసి, జెడ్పిటిసి పదవి కాలం ముగిసినప్పటికీ ఎన్నికలను నిర్వహించ దంలో ప్రభుత్వం వెనుక అడుగు వేస్తుంది.దీంతో పాటు మరో 9 రోజుల్లో మున్సిపా లిటీ పాలకవర్గం పదవి కాలం ముగియ నున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో సైతం ప్రత్యేక పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేయనుంది. ఈ నేపథ్యంలో ఒక పక్కన సం క్రాతి పండుగకు ఇందిరమ్మ రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం, నిరు పేదలకు నూతన రేషన్ కార్డు ల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను సైతం వేగవంతం చేస్తూ వాటిని ప్రజలోకి తీసు కుని వెళ్లి అనుకూలత పెంచుకోవాలన్న ల క్ష్యంతో గ్రామిణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు ప్రణాళిక రచిస్తోంది.కానీ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే స్థాయిలో వర్గ పోరు నడుస్తుంది. వనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే మే ఘారెడ్డి రాకను శాసనసభ ఎన్నికల ముందు నుండి వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గం, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ మార్పు వ్యవహారాని వ్యతిరేకి స్తున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత వర్గం ల మధ్య తీవ్ర స్థాయిలో వర్గ పోరు నడు స్తుంది.దీంతో పాటు అలంపూర్ నియోజ కవర్గంలో ఎంఎల్‌సి చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు రాకను ఏఐసిసి కార్య దర్శి సంపత్ కుమార్ సైతం వారి రాకను వ్యతిరేకించగా ప్రస్తుతం వారు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పరిస్థితి. కానీ రెండు వర్గాలలో మాత్రం పార్టీలో పరో క్షంగా కలిసి నట్లుగానే చర్చ నడుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గ పోరును నిలువరించేందుకు పార్టీ తీసుకునే నిర్ణయాల పైనే ఆసక్తి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో చిన్న జిల్లాల ఏర్పాటు చేయడంతో మేజర్ గ్రామ పంచా యతీలను విలీన గ్రామాలను మున్సిపాలి టీలుగా మార్చగా ఒక పర్యాయం మున్సిపా లిటీ ఎన్నికలు సైతం జరిగాయి. రాష్టంలో కులగణన కార్యక్రమం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డులో కు ల గణన ప్రకారంగా రిజర్వేషన్లు సైతం మారె అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది రిజర్వేషన్లు మారితే ప్రస్తుత ఉన్న వార్డులు కాకుండా ఇతర వార్డుల నుండి ఫోటి చేయాలా ఒక వేళ ఫోటి చేసిన గెలుపు దక్కుతుందా లేక మహిళల రిజర్వేషన్ అయితే తమ కుటుం బంలోని మహిళలను ఫోటీలో నిలబెట్టాలా అనే సమాధానాలు లేని పలు ప్రశ్నలుగా నాయకుల ఊహలో మెదులుతున్నాయి. జిల్లాలో తమ పార్టీలు బలంగా ఉండా లంటే మున్సిపాలిటీలు కీలక పాత్రను పోషి స్థాయి. స్థానిక సంస్థలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు, పాలన పట్ల ప్రజలు అందరు హస్తం వైపు ఉన్నారని కాంగ్రెస్ నాయకులు ధీమాను వ్యక్తం చేస్తు న్నప్పటికి సంవత్సర కాలం నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజలంతా తిరిగి బిఆర్ఎస్ వైపు చూస్తు న్నారని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్ర నాయకులు ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబందించి మున్సిపాలిటీ పాలక వర్గం ముంగిపు కాకముందే గ్రౌండ్ స్థాయి లో తమ తమ ఎత్తుగడలో బిజీగా ఉ న్నారు గడిచిన 10 ఏండ్ల తరువాత తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రతిపక్ష పార్టీలు అయిన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పాటు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అప్పటికే ఉన్న బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన చైర్మన్, వైస్ చైర్మ న్‌ల అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పై జెండాను ఎగురవేసింది.గతంలో జరిగిన మున్సిపా లిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేతిలో ఓడిపోయి నాయకులుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండగా ప్రభుత్వం మారిన వెంటనే చాలా మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రె స్ లోకి చేరారు ఇప్పటి వరకు బాగానే ఉన్న అసలు సమస్య ప్రారంభం అయింది.గతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎదుగు తున్న నాయ కులు, బిఆర్ఎస్ నుండి వచ్చిన కౌన్సిలర్లు నాయకులు పెరగడంతో తమకే టికెట్ వస్తుందని ఇప్పటికే ఆయా వార్డులో చెప్పు కుంటూ చావులు, అనారోగ్యాలు పాలు అయిన వారిని పరామర్శలు సైతం చేస్తు ఉన్నంతలో ఆర్థిక సహాయాలు చేస్తూ మరొ క వైపు యువత తమ వైపు ఉండేలా ఇప్పటి నుండే వారిని మచ్చిక చేసుకుంటున్నారు . దీంతో ప్రతిపక్ష పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య మరింత పెరుగుతోంది.

## బెట్టింగ్‌లలో డబ్బులు పోవడంతో మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

ఆదిలాబాద్ జనవరి 7బెట్టింగ్‌కు యువకుడి బలైన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. జైనాథ్ మండలం పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన అలిశెట్టి సాయి (23) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అభ్యుదయ హాస్టల్ కిచెన్ సహాయకుడిగా పని చేసేవాడు. బెట్టింగ్‌లకు అలవాటు పడి.. డబ్బులు పోవడం వల్ల మనస్థాపం చెందాడు. అభ్యుదయ పాఠశాల ఆఫీస్ వంతెనల వద్ద ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.కాగా.. బెట్టింగ్ యువతకు వ్యసనంగా మారింది. చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ఇంట్లో కూర్చొనే ఆడుకుంటున్నారు. మనీ వాలెట్‌ను డౌన్లోడ్ చేసుకుని అందులోకి బ్యాంకు ఖాతా, ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేసుకుంటున్నారు. ఈ బెట్టిగ్ కాయ్ రాజా కాయ్.. అంటూ తన వలలో వేసుకుంటోంది. బెట్టింగ్ భూతం జనం ప్రాణాలు తీస్తూనే ఉంది. ఈ మాయదారి రక్కసిని ఖతం చేసేందుకు ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. చాపకింద నీరులా తన పని కానిస్తూనే ఉంది. ఈ బెట్టింగ్ మోజులో అమాయక యువకులు.. త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇంట్లో తెలియకుండా స్నేహితుల వద్ద అప్పులు చేసి పందేలు కాస్తున్నారు. తీరా ఓడిపోవడంతోనట్టేట మునుగుతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. మనస్థాపానికి గురవుతున్నారు.

# దిల్ రాజు... సయోధ్య యత్నాలు...



హైదరాబాద్, జనవరి 7, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు భారీ బడ్జెట్ వెచ్చించిన గేమ్ ఛేంజర్ సినిమా రిలీజ్‌కు రెడీ అయింది. సంక్రాంతి సందర్భంగా జనవరి 10వ తేదీన ఈ మూవీ విడుదల కానుంది. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అయితే, తెలంగాణలో పరిస్థితి వేరుగా ఉంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన తర్వాత.. సినిమాల బెనిఫిట్ షోలకు, టికెట్ల ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం చెప్పేసింది. అయితే, తనకు ఇంకా ఆశ ఉందని దిల్‌రాజు తాజాగా అన్నారు. దీనిపై టాలీవుడ్ మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. వివరాలివే..తెలంగాణలో టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు కదా అని మీడియా సమావేశంలో దిల్‌రాజుకు ప్రశ్న ఎదురైంది. అయితే, సినిమా రంగానికి ఏం కావాలంటే అది ఇస్తానని స్పీచ్‌లో రేవంత్ రెడ్డి అన్నారని దిల్‌రాజు గుర్తు చేశారు. అన్ని ఇస్తామన్నారని, ఇలాంటి ఘటనలు జరగకూడదని అన్నారని తెలిపారు. “అన్నీ ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. నేను ఆ ఆశతో ఉన్నా. మళ్లీ అసెంబ్లీ స్పీచ్ చూడండి. అన్నీ ఇస్తాను అంటున్నారు. అడగలేదంటే.. ఆకలైనా అమ్మ కూడా అన్నం పెట్టదుగా” అని చెప్పారు. ఏపీలో టికెట్ ధరలు పెంచారని.. మీరు కూడా పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతానని, తుది నిర్ణయం ఆయనదే అని అన్నారు.ఇక సినిమాలకు టికెట్ ధరలు పెంచేదే లేదని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్పష్టంగా చెప్పేసింది. ఇదేం ముఖ్యమైన విషయం కాదని, పెద్ద అంశాలపై చర్చించామని సీఎంను కలిసి సమయంలో దిల్‌రాజు చెప్పారు. తెలంగాణ ఫిల్మ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న ఆయన అలా అనడంతో.. ఇక టికెట్ ధరల పెంపు ఉండదేమో అని దాదాపు టాలీవుడ్ వర్గాలు ఫిక్స్ అయ్యాయి. అయితే, తాను మళ్లీ సీఎంను అడుగుతానని, గేమ్ ఛేంజర్ మూవీకి టికెట్ ధరల పెంపు ఉంటుందనే ఆశ ఉందని దిల్‌రాజు తాజాగా చెప్పారు.టికెట్ ధరల పెంపుపై దిల్‌రాజు నమ్మకంగా ఉండడంపై టాలీవుడ్ మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఒకవేళ గేమ్ ఛేంజర్ మూవీకి టికెట్ ధరలను తెలంగాణ ప్రభుత్వం పెంచితే.. ఇతర సినిమాకు కూడా అవకాశం ఉంటుందని ఇతర నిర్మాతలు ఆలోచిస్తున్నారు. భవిష్యత్తులోనూ టికెట్ రేట్ల పెంపు ఉంటుందని అనుకుంటున్నారు. ఇది తెలుగు ఇండస్ట్రీకి ఊపిరి పీల్చుకున్నట్టుగా ఉంటుందని భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని దిల్‌రాజు ఎప్పుడు కలుస్తారో.. టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ వస్తుందా లేదా అనే ఉత్కంఠ ప్రస్తుతం నెలకొని ఉంది. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.సంక్రాంతికి విడుదల కానున్న గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే జీవోలు కూడా జారీ చేసింది. గేమ్ ఛేంజర్ మూవీకి మిడ్‌నైట్ బెనెఫిట్ షోకు కూడా అనుమతి జారీ చేసింది. డాకు మహారాజ్‌కు జనవరి 12 తెల్లవారు జామున బెనెఫిట్ షోకు ఓకే చెప్పింది. తెలంగాణ ప్రభుత్వంతో దిల్‌రాజు నెక్స్ట్ మీటింగ్, ఫైనల్ నిర్ణయం కోసం టాలీవుడ్ అంతా నిరీక్షిస్తోంది.

# పార్టీకి, పదవికి ట్రూడో రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 7, ( కొద్ది గంటల ఊహాగానాల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన పదవికి, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకూ ఆయన ప్రధానిగా కొనసాగనున్నారు. ఈ క్రమంలో ఆ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్న తర్వాత బాధ్యతల నుంచి వైదొలుగుతానని ట్రూడో చెప్పారు. ఆయన రాజీనామాతో దాదాపు 10 ఏళ్ల అధికారానికి ముగింపు పలికినట్లవుతుంది. కాగా.. దేశవ్యాప్తంగా ట్రూడోపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో.. లిబరల్ పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల నుంచి కొంతకాలంగా డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు.

# ఫ్రీ వద్దు... రేట్లు పెంచొద్దు




హైదరాబాద్, జనవరి 7ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇప్పుడు ఎన్నికల్లో పార్టీలను అధికారంలోకి తెస్తుంది. మొదట ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చింది. తర్వాత తమిళనాడులో డీఎంకే, ఆ తర్వాత కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్, ఈ ఏడాది ఏపీలో టీడీపీ కూటమి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయి.ఎన్నికల్లో గెలవడానికి, అధికారంలోకి రావడానికి పార్టీలు, నాయకులు అనేక హామీలు ఇస్తుంటారు. ఇందులో ఇప్పుడు ప్రధాన హామీగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. ఐదేళ్ల క్రితం ఢిల్లీలోని కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఈ హామీని తెరపైకి తెచ్చింది. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత.. మూడేళ్ల క్రితం తమిళనాడు ఎన్నికల్లోనూ ఇదే హామీతో డీఎంకే కూడా అధికారంలోకి వచ్చింది. దీంతో జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా ఈ హామీని అందుకుంది కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చింది. ఇక ఈ ఏడాది ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమి కూడా ఇదే హామీతో అధికారంలోకి వచ్చింది. తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, తమిళనాడులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. అయితే ఇప్పుడు కర్ణాటక మహిళలు ఈ ఫ్రీ బస్సు మాకొద్దని కోరుతున్నారు. ఫ్రీ బస్సు కారణంగా కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ నష్టాల్లో కూరుకుపోతోంది. దీంతో ఆర్టీసీ చార్జీలు 15 శాతం పెంచాలని సంస్థ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన సార్వత్రిక ఎన్నికలకు ముందు చేసినా.. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. నాలుగు రోజుల క్రితమే 15 శాతం చార్జీలు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో బస్సు చార్జీలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు కన్నడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహిళల ఉచిత బస్సు ప్రభావంతోనే చార్జీలు పెరిగాయన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతోంది.ఫ్రీ బస్ పథకం కర్ణాటక ప్రభుత్వానికి భారంగా మారింది. దీంతో ఆర్టీసీ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. నెలకు రూ.400 కోట్లు ఖర్చువుతుండడంతో ఆ భారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఏడాదిన్నరపాటు భరించిన ప్రభుత్వం ఇప్పుడు చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఆ భారం పురుషులపై వేయడానికి సిద్ధమైంది. నాలుగు రోజుల క్రితం ప్రయాణ చార్జీలు 15 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రోజుకు రూ.8 కోట్ల ఆదాయం వస్తుందని ఆర్టీసీ అంచనా వేసింది. ఈమేరకు అమలు ప్రారంభించింది.చార్జీలు పెంచిన నేపథ్యంలో కర్ణాటక మహిళలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. పురుషులు తమ కుటుంబ సభ్యులే అని పెంచిన చార్జీలతో తమ కుటుంబాలపై భారం పడుతుందని మహిళలు పేర్కొంటున్నారు. చార్జీలు పెంచవద్దని, అవసరమైతే తమ ఉచిత బస్సు ప్రయాణం కూడా రద్దు చేసుకోవాలని కోరుతున్నారు. ఇక ఫ్రీ బస్సు కారణంగా బస్సులు కూడా ఓవర్‌లోడ్ కారణంగా తరచూ మరమ్మతులకు వస్తున్నాయి. ఇది కూడా ప్రభుత్వానికి భారంగా మారింది. ఈ నేపథ్యంలోనే చార్జీలు పెంచింది. అయితే చార్జీలు తగ్గించాలంటే.. మహిళల ఫ్రీబస్సు రద్దు చేయాలన్న డిమాండ్ కన్నడ ప్రజల నుంచి వస్తోంది.కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల పెంపుపై ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసనలకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది. ఉచిత బస్సు రద్దు చేస్తుందా.. లేక ఏవైనా సరవణలు చేస్తుందా.. చార్జీలు మినిమంగా వసూలు చేస్తుందా అన్న చర్చ జరుగుతోంది.

## విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం..

# ఇద్దరు సజీవ దహనం

బాపట్ల జనవరి 7బాపట్ల జిల్లాలోని పర్చూరులో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఓ ఇంట్లో మంటలు చెలరేగి అక్కా చెల్లెళ్ళు సజీవ దహనం అయ్యారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పర్చూరు రామాలయం వీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దాసరి వెంకటేశ్వర్లుకు చెందిన ఇంట్లో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే తేరుకున్న తల్లి లక్ష్మీరాజ్యం కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఇంట్లో మంటల్లో చిక్కుకున్న తన ఇద్దరు కుమార్తెలను కాపాడటానికి తల్లి చేసిన ప్రయత్నం విఫలమైంది. దీంతో అగ్నిప్రమాదంలో చిక్కుకుని కదలలేని స్థితిలో వికలాంగురాలిగా ఉన్న అక్క దాసరి నాగమణి (34), చెల్లెలు దాసరి మాధవి లత (30) సజీవ దహనమయ్యారు. కళ్ళ ముందే ఇద్దరు కూతుళ్ళు సజీవ దహనం అవుతుండటంతో తల్లి తల్లడిల్లిపోయింది. గుండెలవిసేలా రోదించింది.

సమాచారం అందుకున్న చీరాల ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే మృతి చెందిన అక్కాచెల్లెళ్ళ మృతదేహాలను బయటకు తీసి.. పోస్టుమార్టం నిమిత్తం పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుమార్తెలను కాపాడుకోబోయి తీవ్ర గాయాలపాలైన తల్లి లక్ష్మీరాజ్యంను మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ లో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం

న్యూఢిల్లీ, జనవరి 7, చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న తరుణంలో భారత్ లోనూ ఆ వైరస్ ను గుర్తించడం భయాంధోళనలను కలిగిస్తోంది. ఇప్పటికే కర్ణాటకలో రెండు కేసులు నమోదైనట్టు వెల్లడించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ – ఎఅఓఖీ.. ఇప్పుడు మరికొన్ని రాష్ట్రాల్లో పాజిటివ్ కేసులు నమోదైనట్టు తెలిపింది. ఇంతకుముందు బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకినట్టు కనుగొన్నారు. తాజాగా ఓ గుజరాత్ లోని అహ్మదాబాద్ కు చెందిన చిన్నారికి వ్యాపించినట్టు గుర్తించారు. కోల్‌కతాలో ఒకరికి పాజిటివ్ నిర్ధారణ అయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా శ్వాసకోస వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా రెండు కేసులు వెలుగు చూశాయని చెప్పింది.కర్ణాటకలో రెండు హెచ్ఎంపీవీ (ఊఓఖఉ – హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్) కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ధృవీకరించిన గంటల వ్యవధిలోనే , గుజరాత్‌లో మరో కేసు నమోదైంది. ఇది గుజరాత్‌లో నమోదైన మొదటి హెచ్ఎంపీవీ కేసు. ఈ వైరస్ సుమారు 2 సంవత్సరాలున్న చిన్నారిలో కనుగొన్నారు. ప్రస్తుతం పేషెంట్ ను అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా ప్రాంతంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. గతంలో కరోనా సమయంలో మొదట ఒకట్రెండు కేసులు నమోదు కాగా, తరువాత విపరీతంగా కేసులు పెరిగి లక్షల మంది చనిపోయారు.ఇక ఇంతకుముందు కర్ణాటకలో నమోదైన రెండు కేసులల్లో ఒకరు మూడేళ్ల బాలికగా.. మరొకరు 8నెలల బాలుడు ఉన్నారు. వీరిద్దరికీ బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఇద్దరు చిన్నారులూ ఎలాంటి ఇంటర్నేషన్ ట్రిప్ చేయనప్పటికీ.. ఇద్దరికీ బ్రోంకోప్ న్యుమోనియా ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. ఈ ఇద్దరిలో బాలిక ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు సమాచారం. ఇక బాలుడు కోలుకుంటున్నాడని




చెబుతున్నారు.కేసులు పెరుగుతున్నప్పటికీ దేశంలో కొత్త వైరస్ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయెల్ భరోసా ఇచ్చారు. భయపడాల్సి అవసరం లేదని చెప్పారు. దేశంలో శ్వాసకోస వ్యాధుల ఇన్ఫెక్షన్స్ కు సంబంధించిన కేసులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆస్పత్రుల్లో అవసరానికి మించి సామాగ్రి, పడకలు, ఇతర మెడికల్ సౌకర్యాలు సమకూర్చుమన్నారు. హెచ్ఎంపీవీ కూడా సాధారణ శ్వాసకోస వైరస్ ల మాదిరిదేనని చెప్పారు.శీతాకాలంలో సాధారణంగా తలెత్తే శ్వాసకోస లక్షణాలే హెచ్ఎంపీవీకి ఉంటాయని అతుల్ తెలిపారు. దగ్గు, ముక్కు కారటం లేదా గాలి పీల్చుకోవడం కష్టంగా మారడం, గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉండొచ్చన్న ఆయన.. తీవ్రమైన సందర్భాల్లో, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు లేదా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎక్కువ ఇబ్బంది పడతారని చెప్పారు. సాధారణ లక్షణాలే ఉన్నప్పటికీ తీవ్రంగా అనిపిస్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రిని సందర్శించాలని సూచించారు.

# తీవ్రంగా ఉన్నది నిజమే.. కానీ భయపడాల్సిన అవసరం లేదు

బీజింగ్, జనవరి 7, కరోనా మిగిల్చిన విషాదం, నష్టాన్ని మర్చిపోకముందే.. చైనాలో మరో వైరస్ వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది, ఇతర దేశాలకూ ఈ వైరస్ వ్యాప్తికి సంబంధించిన నివేదికల మధ్య, చలికాలంలో సంభవించే శ్వాసకోశ వ్యాధుల కేసులు గతేడాది కంటే ఈ సంవత్సరం తక్కువగా ఉన్నాయని చైనా తెలిపింది. విదేశీయులు బీజింగ్‌కు వెళ్లొచ్చని, ఎలాంటి ప్రమాదమూ, రిస్క్ లేదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. “ఉత్తరార్ధగోళంలో శీతాకాలంలో సాధారణంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు గరిష్ట స్థాయిలో ఉంటాయి. కానీ అంతకుముందు సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది చైనాలో ఇన్ఫ్లుఎంజా ం, ఇతర శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తక్కువ స్థాయిలో వ్యాప్తి చెందాయి” అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. “చైనాలోని పౌరులు, విదేశీయుల ఆరోగ్యం గురించి చైనా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. చైనాలో ప్రయాణించడం సురక్షితమే” అని తెలిపారు.రీసెంట్ గా చైనాలో వెలుగులోకి వచ్చిన హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ అనే వైరస్.. ఇప్పుడు ఇతర దేశాలనూ వణికిస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ వైరస్ కు సంబంధించిన పోస్టులు, వైరల్ అయ్యాయి. అనేక వీడియోల్లో ఆస్పత్రులు పేషెంట్స్ తో కిక్కిరిసినట్టు కనిపించాయి. ముఖానికి మాస్క్ లతో జనాలు కుప్పలు కుప్పలుగా కనిపించాయి. ఇవి నెటిజన్లతో పాటు ఇతరులకూ భయాందోళనలకు గురిచేశాయి, ఆల్రెడీ కొవిడ్ తో నానా అవస్థలు పడిన జనం... మళ్లీ ఆ రోజులు వస్తాయా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనాతో కోల్పోయిన తమ బంధువులు, స్నేహితులను తలచుకుని.. లాక్ డౌన్ వంటి పరిస్థితుల్ని తలచుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల నివారణ, నియంత్రణకు సంబంధించి నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా జారీ చేసిన మార్గదర్శకాలను కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రస్తావించింది. చైనాలో మెటాప్న్యూమోవైరస్ వ్యాప్తి గురించి ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ సమాచారాన్ని అందించారు. ఇది తీవ్రంగా ఉన్నప్పటికీ, భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. “ఇది పెద్ద ఆందోళనకు కారణమని మేం నమ్మం. ఎందుకంటే ఇది జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాసకోశ వైరస్. కొన్ని సందర్భాల్లో, ఫ్లూ లాంటి లక్షణాలను కలిగిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ లక్షణాలు కనిపించవచ్చు” అని డాక్టర్ గోయల్ వివరించారు. “కానీ అందరూ అనుకుంటున్నట్టు ఇది అంత అత్యంత తీవ్రమైన వ్యాధి, అనారోగ్యం కాదు. ఎవరూ దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చలికాలంలో సాధారణంగానే శ్వాసకోశ వైరస్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. ఆస్పత్రుల్లో ఇప్పటికే ఇందుకు కావల్సిన పడకలు, సౌకర్యాలు చేశాం. దీనికి నిర్దిష్ట యాంటీవైరల్ మందులు అవసరం లేదు. ఈ వైరస్‌కు నిర్దిష్ట మందులు కూడా లేవు” అని అతుల్ చెప్పారు.

# గులాబీ డైవర్షన్ పాలిటిక్స్...

హైదరాబాద్, జనవరి 7, ప్రస్తుతం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య డైవర్ట్ పాలిటిక్స్. మీడియా అడిగే ప్రశ్నలకు తప్పించుకునేందుకు ఎదుటివారిపై బురద జల్లడం కామన్‌గా మారింది. ప్రస్తుతం తెలంగాణలో అదే జరుగుతోంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసు నమోదుతో కేటీఆర్ ఇమేజ్ అమాంతంగా పడిపోయిందన్నది నేతల మాట. విచారణకు హాజరై మరింత దారుణంగా ఉంటుందని గమనించారాయన. ఈ క్రమంలో ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఫార్ములా కేసులో తొలిసారి ఏసీబీ ముందు విచారణకు హారవుతున్నారు కేటీఆర్. ఆయన కచ్చితంగా విచారణకు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. విచారణకు వెళ్లకుంటే దాన్ని షాకుగా చూపించి న్యాయస్థానంలో బెయిల్ రద్దు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు పార్టీ నుంచి కొత్త పల్లవి ఎత్తుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టాలని ప్లాన్ చేసినట్టు పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.ఇదిలావుండగా మీడియా ముందుకొచ్చిన కేటీఆర్.. మనసులో ఏ ముందో చెప్పాల్సిన నాలుగు ముక్కలు చెప్పేవారు. ఆ తర్వాత వివిధ ఛానెళ్లతో మాట్లాడారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలపై మీడియా ప్రశ్నకు నేరుగా సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. పనికిమాలిన వారు ఇలాంటి స్లోగన్స్ చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తామంతా పని చేస్తున్నామన్నారు. చివరి వరకు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పకనే చెప్పేశారు. కేసీఆర్ మీ నాయకుడు అన్నప్పుడు.. అసెంబ్లీకి ఎప్పుడు వస్తున్నారు అనే ప్రశ్నకు సరిగా సమాధానం ఇవ్వలేదు.బీఆర్ఎస్ పార్టీలో ఏదో జరుగుతుందన్నది వాదన మరింత బలపడింది. ఈ మధ్యకాలం లో కేటీఆర్ మాటలు సరిగా లేవన్నది కొందరి మాట. ఒకప్పుడు హుందాగా ప్రవర్తించే వారని, ఇప్పుడదేమీ కనిపించలేదని అంటున్నారు. గతంలో పొరుగు రాష్ట్రం ఏపీలో వైసీపీ నేతలు ఇలాగే మాట్లాడేవారని, దాన్ని ఫాలో అవుతున్నారా? అంటూ సోషల్ మీడియాలో రకరకాల కామెంట్స్ పడిపోతున్నాయి.

# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

హైదరాబాద్ జనవరి 7టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ను పరామ ర్శిం చారు.బన్నీ లేటెస్ట్ మూవీ పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసాట లో రేవతి అనే మహిళ చనిపోయిం ది. ఆమె 8ఏళ్ల కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుప త్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందు తున్నాడు. గత 35రోజులుగా వైద్యులు బాలుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు లాయర్ల సలహా ప్రకారం బాధిత కుటుంబాన్ని పరామర్శించని హీరో అల్లు అర్జున్ ఇప్పుడు స్వయంగా కలిసి వారిని పరామర్శించారు.



# ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించాలి
## రాష్ట్రంలోనే తొలి సారి జిల్లాలో మెగా జాబ్ మేళా:మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 7 (భారత శక్తి): జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, ఎన్నో కష్టాలకు ఓర్చి పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీ ఎంఎం సంస్థల వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి జి ఎం ఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని, ఇదే తరహాలో గత సంవత్సరం జూలై నెలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉపాధి జీవన ఉపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడి సాధించాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 2 వందల 50 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు చేయడం అవమానంగా భావించవద్దని, ఆయా కంపెనీలలో కష్టపడుతూ ఉన్నత స్థాయికి ఎరిగి మరో నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓ గా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 8 వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా ఇప్పుడు 12 వేల 2 వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉద్యోగ అవకాశాలు రాని పక్షంలో నిరుద్యోగులు నిరాశ చెందకుండా పుస్తక పట్టణ చేస్తూ వివిధ అంశాలపై అవగాహన కల్పించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పత్రాలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓ లు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డి ఎం జయప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎకరానికి 7500/- చొప్పున వానాకాలం, వేసంగి రెండు కార్లకు 15000/- రైతుల అకౌంట్ లలో వేయాలి.
## ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి
## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ మండల సమితి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికీ కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం రైతులపట్ల ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యం కు నిదర్శనమని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగవారం గరిడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దర్ బండా కవిత కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, రెండు లక్షలు పైబడి ఋణం తీసుకున్న వారు పై పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామన్నా ప్రభుత్వ పెద్దల మాటలు ఎక్కడ అమలు కాలేదని, రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేకుంటే ఎప్పుడు జమ చేస్తారో చెప్పి, రైతులను ఆదుకోవాలి తప్ప రైతులను గందరగోళం చేయటం తగదన్నారు. రైతు భరోసా ఎకరానికి 7500 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు 6000 రూపాయలు ఇస్తామని చెప్పటం రైతులను మోసం చేయడమేనని, ఆయన అన్నారు. వానకాలం, వేసంగి, రెండు కార్లకు కలిపి,ఎకరాకు 15000 రూపాయలు వేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ నబిసాహెబ్, పందిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 'చందు' క్లిక్ జాతీయ ప్రత్యేకం...!





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 07:తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుని నిర్వహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# రైతుభరోసా అమలుకు చర్యలు వేగవంతం :మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 07:రైతుభరోసా పథకం అమలు కు చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధారంగాల ప్రగతిపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత ఎరిగి పనిచేయాలని హితవు పలికారు. రైతులు, ప్రజా ప్రతినిధుల, మంత్రుల నుంచి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పరిష్కారంలో జరిగిన జాప్యం పట్ల అధికారులపై తుమ్మల అసహనం వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనం అందేలా వ్యవసాయ యాంత్రికరణను, సూక్ష్మ సేద్య పరికరాలకు మరింతగా ప్రోత్సాహం అందిస్తామన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరములో ఇంకో 1000 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

ట్రేడర్లు రైతుల వద్దకు వెళ్ళి కొనేలా రాష్ట్రంలో 3 ఆధునిక మార్కెట్లను అధునాతన హంగులతో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. సంచార భూసార పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశాలిచ్చారు. వర్సిటీలలో ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాల వృద్ధికి, కొత్త భవనాల నిర్మాణాలకు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. రైతు వేదికల నిర్వహణ ఖర్చుల నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని, వచ్చే బడ్జెట్లో ప్రభుత్వ ప్రాధాన్యతలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన హుజూర్ నగర్ బిజెపి నాయకులు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 7:హైదరాబాద్ నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ బిజెపి నాయకుడు ఇంటి రవి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇంటి రవి మాట్లాడుతూ అధికార మదంతో రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ నాయకులు నిరసన పేరుతో బిజెపి కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయపరచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలేస్తే భారత జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటం ప్రభుత్వ అన్ని అంశాలలో ఫెయిల్ అయిందని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామని భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ వేషాలు పనిచేయవని అన్నారు.

ఈ కార్యక్రమంలోలక్ష్మణ్,గోపి,విజయ్, కంటునాగరాజు,నరసింహా,సాయి,నిసింద్రీ,నగేష్,ఉపేందర్,బలవంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా
## పూడూరు నుండి కొడిమ్యాల వరకు భారీ బైక్ ర్యాలీ
## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి స్వగ్రామం కొడిమ్యాలలో జన నిరాజనం



కరీంనగర్, జనవరి 7(భారత శక్తి):రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా గెలిచాక కొడిమ్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులను, పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. పూడూరు చౌరస్తాలో ఛత్రపతి శివాజీ, వివేకానంద విగ్రహాలకు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. పూడూరు నుండి కొడిమ్యాల వరకు దారి పొడుగునా జననిరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యారంగము నుండి రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్న తనకు కొడిమ్యాల వాసులు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తన స్వగ్రామమైన కొడిమ్యాల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.. కొడిమ్యాల లో ఒక యూనివర్సిటీతో పాటు,చిలుక వాగు పునరుద్ధరణతో పాటు నిరుద్యోగ యువత కోసం ఇండస్ట్రీని నెలకొల్పుతానని..తన స్వగ్రామంలో పార్టీలకతీతంగా రావడం సంతోషంగా ఉందని అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గత 120 రోజులుగా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారని, ఎక్కడికి వెళ్లినా తమ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు.. మేము ప్రయోజకులయ్యామని మాకు సేవ చేసుకునే అవకాశం వచ్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేము సైతం మీకు అండగా ఉంటామని అంటున్నారని తన గెలుపులో కొడుమ్యాల వాసులు భారీ మెజార్టీ తేవాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున కుల సంఘాలు యువజన సంఘాలు విఎన్ఆర్ బాల్యమిత్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి7:మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్బంగా మంగళవారం పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి : బాజీరావు బొస్లే ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 07: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆదేశం మేరకు నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని బైంసా ఎమ్మార్వో కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఓబీసీ సభ్యులు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో దాదాపు 22 హామీలను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీసీ ప్రజానీకానికి ఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి అధికారంలో రావడం జరిగిందని, హామీలను నెరవేర్చకపోతే బీసీల తడాఖా చూపిస్తామని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు, కౌన్సిలర్ రావుల పోశెట్టి , బైంసా



ఓబిసి అధ్యక్షులు వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ మల్లేష్ , బైంసా రూరల్ ప్రధాన కార్యదర్శి అశోక్ బండారి, యువమోర్చా అధ్యక్షులు అనిల్ , గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థకు గురైన విద్యార్థినులను పరామర్శించిన సుడా చైర్మన్

## - ఆందోళన అవసరంలేదన్న హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి



కరీంనగర్, జనవరి 7 (భారత శక్తి): మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.

అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాలిఫ్లవర్ కూర తిన్నామని సోమవారం రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని మంగళవారం విద్యార్థినులు ఆసుపత్రి లో చికిత్సలు అందించారు. ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని, అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని కోరారు.

సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు. సుడా చైర్మన్ వెంట తాజొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మెరాజ్, అశ్రాఫ్, బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నదీమ్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

# తీగల వంతెన, రివర్ ఫ్రంట్ ల అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలి: ప్రభుత్వాన్ని కోరిన సిపిఐ నాయకులు


కరీంనగర్, జనవరి 7 (భారత శక్తి):కరీంనగర్ నగర శివారులోని తీగల వంతెన నిర్మాణంలో, రివర్ ఫ్రంట్, నగరంలోని కూడళ్ల సుందరీకరణ పనులలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరీంనగర్ నీ పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పిన మాజీ మంత్రి, శాసనసభ్యులు గంగుల కమలాకర్ గుజరాత్ సబర్మతి నది ఒడ్డున ఉన్న తరహాలో కరీంనగర్లో కూడా రివర్ ఫ్రంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారని, 410 కోట్లతో రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ప్రారంభించి మళ్లీ దానిని డబ్బులు చాలవని మరో 480 కోట్లకు పెంచుకొని రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని ప్రారంభించారని ఆరోపించారు. అది నత్త నడకన మధ్యలోనే పనులను నిలిపివేయడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. శంకుస్థాపనకు అప్పటి మున్సిపల్ శాఖ మాజీ మంత్రి తారక రామారావును పిలిపించి అంగు ఆర్భాటాలు చేశారేతప్ప పనులు మాత్రం పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పనిలో పూర్తిగా బండ, ఇసుక, మొరం పూర్తిగా మానేరు డ్యామ్ కు చెందినదేనని ఇందులో కూడా పూర్తిగా కుంభకోణం జరిగిందని, దీనిపై సమగ్రమైన విచారణ జరిపితే అధికారులు రాజకీయ నేతల ప్రమేయం బయటికి వస్తుందని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ పనుల్లో పూర్తిగా నాసిరకం పనులు చేశారని, నాణ్యత పనులు చేయడంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయలు నీటిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. దాదాపు 200 కోట్లకు పైగా ఎస్టిమేషన్ తో ప్రారంభమైన తీగల వంతెన 280 కోట్లతో నిర్మాణం చేశారని, తీగల వంతెన నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న వంతెన పైనున్న రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందని తెలిపారు. వంతెన పైన ఉ



న్న లైటింగ్ పూర్తిగా రావడం లేదని దీనికి బాధ్యులైన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కుదల్ల సుందరీకరణ పేర తెలంగాణ చౌక్ తో పాటు అనేక చోట్ల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని చెప్పారు. మార్కెట్ నిర్మాణాల పేరుతో ఇష్టానుసారంగా దోచుకున్నారని, బాధ్యులైన నగర మేయర్ ప్రజా ప్రతినిధులను దోషులుగా ప్రజల ముందు నిల్పాలన్నారు. కోట్ల రూపాయల పనులు మధ్యలో వదిలి వేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత పనులపై విచారణ జరిపి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని పనులను వెంటనే ప్రారంభించాలని వారు కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో కోట్ల రూపాయల కుంభకోణాలు కరీంనగర్ నగరంలో జరిగాయని వీటన్నింటిపై విజిలెన్స్ విచారణ జరిపించి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రేస్, కాలేశ్వరం తదితర అవినీతిపనులపై విచారణ జరుగుతున్నాయని కరీంనగర్ నగరపాలక సంస్థలో జరిగిన దానిపై, కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# బుర్కచర్ల లో మెడ పై కత్తి పెట్టుకొని దివ్యాంగుల వినూత్న నిరసన

## వికలాంగుల సమాజానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 07:అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలన పూర్తి అయినా నేటి వరకు ప్రత్యేక శాఖగా గుర్తించలేదు. దీంతో వికలాంగుల సంక్షేమ శాఖ గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో మోతే మండలం బుర్కచర్ల లో మెడ పై కత్తి పెట్టుకొని వికలాంగుల వినూత్న నిరసన తెలిపారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి వికలాంగుల సంక్షేమ శాఖకు 3000 కోట్లు నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడడంతోపాటు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని వెంటనే ప్రత్యేకంగా సమావేశపరిచి ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగుల సమాజానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సీనియర్ నాయకుడు ఉప్పునూతల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి, సంఘం బుర్కచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పేరెల్లి బిక్షం, ఉపాధ్యక్షులు సురేష్, జిల్లా మహిళా నాయకురాలు వీరమ్మ, సంఘం జిల్లా సీనియర్ నాయకులు జంజిరాల సుధాకర్, సంఘం మండల అధ్యక్షులు పిడమర్తి సైదులు, మహిళ నాయకురాలు బుల్లి, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా: ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 07:అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొని ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఓటర్ల తుది జాబితా వివరాలు, జనాభా ఓటర్ల నిష్పత్తి, మహిళలు, పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ,లి ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించుకోవాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని, వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు. ఓటరు తుది జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ హార్డ్ కాపీ అందజేయాలని అధికారులకు సూచించారు. బీసి సంక్షేమ శాఖ పరిధిలో నడిచే గురుకులాలలో పిల్లలకు అందిస్తున్న కామన్ డైట్ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు, నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు. రోజు వారి కూరగాయలు రిపీట్ కాకుండా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ భోజన నాణ్యతను పరిశీలించాలని బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ కూడా అయిన బాల మాయాదేవి తెలిపారు.

లిఅదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,లి జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు. నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని, జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పారదర్శకంగా నిర్వహించామని, ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసామని అన్నారు.ఖమ్మం జిల్లాలో చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళలు పురుషుల నిష్పత్తి 1076 గా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472, రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి. రాహుల్, మూడు జిల్లాల ఈ.ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు ఘనంగా హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం మరియు ఉర్సు ఉత్సవాలు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 07:సూర్యాపేట పేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు రెండో రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. మొదటి రోజు సోమవారం ముజావర్ల ఆధ్వర్యంలో హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం ఊరేగింపు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా పూర్తి చేసుకొని రెండో రోజు మంగళవారం రాత్రి హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు మహోత్సవం నిర్వహించారు.హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ సందల్ మరియు ఉర్సు సందర్భంగా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసిఫ్ అలీ , ఫాహిద్ బాబా, వస్తి బాబా, ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి



మునీర్, నసీర్ ఉద్దిన్, మస్తాన్, వాసిల్,వస్సి,సహర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి : డిఎంహెచ్వో గోపాల్ రావు

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 07 (భారత శక్తి): ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. ములుగు మండలం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు "ఆశా డే" సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్



గోపాలరావు హాజరై మాట్లాడారు., తల్లి ఆరోగ్యము పోషకాహారము, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమము, శిశు ఆరోగ్యము వ్యాధి నిరోధక టీకాల, టీబి నియంత్రణ మొదలగు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వంద శాతం సాధించాలని, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు వివరించారు. మాత సంరక్షణ మరియు పోషకాహారం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, సంఖ్యను పెంచి, రక్తహీనత గల గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారికి ప్రత్యేకమైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ దావాఖానాలో ప్రసూతి జరిగేటట్లు ఆశా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు . అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, షుగర్ స్క్రీనింగ్ టెస్టులను పూర్తి చేయాలని ,అదేవిధంగా టీబి నియంత్రణలో, ఆశా కార్యకర్తలు ప్రతినెల 10 తెమ్మడా పరీక్షలు చేయించి గుర్తించబడిన టీబి వ్యక్తులకు టీబీ మందులను అందించి, టీబి వ్యాప్తిని అరికట్టాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు. తర్వాత వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను, టీకాల పట్టికను ,టీకా ఇచ్చు ప్రాంతంలో తీసుకోవలసిన నియమ నిబంధనలనల పట్ల విస్తృతంగా జిల్లా శిశు సంరక్షణ,వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ప్రసాద్, నాగ అనిష్, ఇన్చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ అధికారి పూర్ణ సంపద రావు, ఎం హెచ్ ఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేషన్ అరుణ కుమారి, హెల్త్ సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల, మేరీ దేవమ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా పతంగి మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు: పట్టణ సీఐ గోపీనాథ్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 7: నిర్మల్ జిల్లా భైంసా లో సంక్రాంతి పండగ వచ్చిందంటే గాలిపటాలతో చిన్నపిల్లలు చిందులు వేస్తూ గాలిపటాలని ఎగరవేస్తు ఉంటారు. ఈ గాలిపటాలకు మాంజతో పాటు, చైనా మాంజను వాడుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

ఈ చైనా మాంజను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఈ గాలిపటాలు అమ్మేవారి సైతం చాటు మార్గాన పిల్లలకు అమ్ముతూ మనుషులతో పాటు పక్షుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కావున చైనామాంజా వాడొద్దని, దానిని అమ్మినా, నిల్వ చేసినా, రవాణా చేసినా చట్ట ప్రకారం శిక్షలు తప్పవని పట్టణ సీఐ గోపీనాథ్ హెచ్చరించారు. చైనీస్ మాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర పర్యావరణ చట్టం (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్-2016) ప్రకారం చైనా మాంజా వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. చైనా దారం అమ్మకం గురించిన వివరాలు తెలిస్తే

o918712659531 నెంబర్ కి తెలుపలని కోరారు. మంగళవారం రోజు సీఐ ఆధ్వర్యంలో పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల లో భాగంగా పట్టణంలోని షాప్ లలో, గాలిపటాలు అమ్మే షాప్ లలో తనిఖీలు నిర్వహించారు. మరియు చైనా మాంజ గూర్చి స్కూలు పిల్లలకు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

చైనా మాంజా అమ్మినా, నిలువ చేసినా, రవాణా చేసినా మరియు మాంజా వాడకం వల్ల మనుషులకు, పక్షులకు హాని జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ గోపీనాథ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### -టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

### -టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 07:జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, నాగేశ్వరరావు వెంకటేశ్వరరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు

### -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

### -అడవులు, గుట్టలను వినియోగిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి

### -మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి వాటిని రక్షించాలి


### -ఎర్రుపాలెం మండలంలో పర్యటించి జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి








ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 07:ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన



తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు.బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు.గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు.జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిథులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు.కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ,లి అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డివో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు : అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

### -మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 07:మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హోం గార్డ్స్ కేటాయింపు,మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హోం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ ల సమ్మె కు మద్దతుగా జనసేన పార్టీ



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 07: నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని సివిల్ సప్లయ్ హమాలీలు గత 7 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడారు.హమాలీలకు కూలి రేట్లు పెంచాలని, గతంలో కమిషనర్ దగ్గర జరిగిన కూలి రెట్ల ఒప్పంద జిఓ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.హమాలీల సమ్మె ద్వారా రాష్ట్రం లో బియ్యం పంపిణి నిలిచిపోయే పరిస్థితి వచ్చింది. వారు కోరుతున్న డిమాండ్స్ గోంతమ్మ కోరికలేమి కావు పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రెట్లను పెంచాలి కాని కాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదు సాధారణ హమాలీల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుడు పరిస్థితి గురించి ఇంకా చెప్పాల్సిన అవసరం లేదు. సమస్య పరిష్కారం కాక పొతే భవిష్యత్ లో జరగబోయే పోరాటానికి జనసేన పూర్తి స్థాయిలో మద్దతూ తెలియచేస్తుంది. దానికి భాద్యత ప్రభుత్వం వహించాల్సి వస్తుంది.ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం అధ్యక్షులు ముత్యం, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌లో మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి: సీఈఓ సత్యనాదెళ్ల

బెంగళూరు: ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ( భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. దేశంలో క్లౌడ్, కృత్రిమ మేధ సామర్థ్యాలను విస్తరించడం, డేటా సెంటర్ల విస్తరణ కోసం 3 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల వెల్లడించారు. అలాగే, 2030 నాటికి 10 మిలియన్ల మందికి (కోటి మందికి) ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బెంగళూరు వేదికగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు.

ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న సత్య నాదెళ్ల ( సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఏఐ విషయంలో భారత్‌ను ఉన్నత స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో బెంగళూరులో జరిగిన ఈవెంట్‌లో పెట్టుబడులపై ప్రకటన చేశారు. ఎప్పుడూ లేని స్థాయిలో భారత్‌లో 3 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషంగా ఉందని సత్య నాదెళ్ల తెలిపారు. ఈ పెట్టుబడి భారత్‌లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న ప్రధాని మోదీ ఆలోచనల్లో కీలక భూమిక పోషిస్తుందన్నారు.

భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందని సత్య నాదెళ్ల అన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. లింక్డిన్‌లో ఏఐ స్కిల్స్‌ను తమ ప్రొఫైల్‌కు జోడించిన వారి సంఖ్య గ్లోబల్‌గా 71 శాతంగా ఉండగా.. భారత్‌లో 122 శాతం వృద్ధి నమోదైందన్నారు. అందుకే 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గతంలో 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. నిర్దేశిత గడువు కంటే ముందే ఆ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అదే కార్యక్రమం కింద 2030 నాటికి 10 మలియన్ల మందికి ఏఐ స్కిల్స్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సత్యనాదెళ్ల తెలిపారు.



# ఆటంకాలున్నా రయ్ రయ్.. ఆటో మొబైల్ సేల్స్‌లో గతేడాది 9% వృద్ధి

దిల్లీ: దేశీయంగా ఆటో మొబైల్ రిటైల్ అమ్మకాల్లో ( మెరుగైన వృద్ధి నమోదైంది. అంతకుముందు ఏడాదితో (2023) పోలిస్తే 2024లో 9శాతం మేర విక్రయాలు పెరిగాయి. ఓవైపు ప్రతికూలతలు ఉన్నా.. టూవీలర్, పాసింజర్ వాహనాలకు ఉన్న డిమాండ్ కారణంగా మెరుగైన వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్ డీలర్స్ సమాఖ్య ఫాడా వెల్లడించింది. ఈమేరకు గతేడాదికి సంబంధించిన డేటాను విడుదల చేసింది. 2023 క్యాలెండర్ సంవత్సరంలో 2,39,28,293 యూనిట్లు అమ్ముడవగా.. 2024లో 2,61,07,679 యూనిట్ల మేర అమ్మకాలు నమోదైనట్లు ఫాడా తెలిపింది.

అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు, అటు వేసవిలోనూ, వర్షాకాలంలోనూ అసమాన పరిస్థితులను తట్టుకొని మరీ ఆటోమొబైల్ రంగం నిలకడగా రాణించిందని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. గ్రామీణభారతం నుంచి మెరుగైన డిమాండ్, సప్లయ్ చైన్ అవరోధాలు తొలగడం వంటి కారణాల వల్ల మెరుగైన టూవీలర్ అమ్మకాలు నమోదైనట్లు పేర్కొన్నారు. కొత్త ఉత్పత్తులు, నెట్‌వర్క్ విస్తరణ వంటివి పాసింజర్ వాహనాల అమ్మకాల వృద్ధికి దోహదం చేసినట్లు తెలిపారు. రెండో అర్ధభాగంలో మాత్రం కార్ల పేరుకుపోవడంతో డిస్కౌంట్ వార్ ఏర్పడిందని చెప్పారు. ఎన్నికలు, మౌలిక వసతులపై ఖర్చు తగ్గడం వంటి కారణాల వల్ల వాణిజ్య వాహనాలకు ఆశించిన మేర గిరాకీ రాలేదన్నారు. భవిష్యత్‌లో మాత్రం అన్ని విభాగాల్లోనూ మెరుగైన విక్రయాలు నమోదుకావొచ్చని అంచనా వేశారు.

2024 విక్రయాలు ఇలా..

2023లో 38,73,381 పాసింజర్ వాహనాలు అమ్ముడవగా.. 2024లో ఐదు శాతం వృద్ధితో 40,73,843 యూనిట్లు అమ్మడయ్యాయి.

టూవీలర్ అమ్మకాల్లో 11 శాతం వృద్ధి నమోదైంది. 2023లో 1,70,72,932 యూనిట్లు అమ్ముడుపోగా.. 2024లో 1,89,12,959 యూనిట్లు విక్రయమయ్యాయి.

త్రిచక్ర వాహన అమ్మకాలు 2023లో 11,05,942 యూనిట్లు కాగా.. 2024లో 11 శాతం వృద్ధితో 12,21,909 యూనిట్లు అమ్ముడయ్యాయి.

ట్రాక్టర్ విక్రయాలు 3 శాతం పెరిగి 8,94,112 యూనిట్లుగా నమోదయ్యాయి. కమర్షియల్ వాహనాల విక్రయాలు ఫ్లాట్‌గా 10,04,856 యూనిట్లు అమ్ముడయ్యాయి.

డిసెంబర్ నెలకు సంబంధించి

డిసెంబర్ నెలలో మొత్తంగా ఆటో మొబైల్ రిటైల్ విక్రయాలు 17,56,419 యూనిట్లుగా నమోదయ్యాయి.

టూవీలర్ విక్రయాలు గతేడాది డిసెంబర్‌తో (14,54,353) పోలిస్తే విక్రయాలు 18 శాతం (11,97,742) తక్కువగా నమోదయ్యాయి.

పాసింజర్ వాహన విక్రయాలు సైతం 2 శాతం క్షీణించాయి. గతేడాది 2,99,351 యూనిట్లు అమ్ముడవగా.. ఈ ఏడాది 2,93,465 యూనిట్లు మాత్రమే విక్రయాలు నమోదయ్యాయి.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# విండ్సార్ ధర పెంచిన ఎంజీ.. ఫ్రీ ఛార్జింగ్‌కూ గుడ్‌బై

ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా (న పాపులర్ విద్యుత్ కారు విండ్సార్ ఈవీ పెంచింది. అన్ని వేరియంట్ ధరల్ని రూ.50 వేలు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు ఫ్రీ ఛార్జింగ్ సదుపాయాన్ని కూడా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది.



విండ్సార్ లాంచ్ సమయంలో ప్రారంభ ధరను కేవలం 10వేల యూనిట్లు వరకు లేదా డిసెంబర్ 31 వరకు మాత్రమే పరిమితం అని తెలిపింది. ఈ క్రమంలోనే 2024 డిసెంబర్ నాటికి విండ్సార్ ఈవీ విక్రయాలు 10వేల యూనిట్ల మైలురాయిని చేరుకోవడంతో ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ఇప్పటివరకు కాంప్లిమెంటరీ ఆఫర్ కింద ఎంజీ ఇ-హబ్ యాప్‌ను ఉపయోగించి ఛార్జింగ్ స్టేషన్లలో ఉచితంగా ఛార్జ్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. ఆ సదుపాయాన్ని కూడా నిలిపివేసింది. దీంతోపాటు కారు కొనుగోలు చేసిన ఫస్ట్ యజమానికి ఈవీ బ్యాటరీపై లైఫ్‌టైమ్ ఉచిత వారెంటీ సదుపాయం ఉండగా.. వారి నుంచి కారు కొనుగోలు చేసేవారికి 8 ఏళ్ల పాటు లేదా 1,60,000 కిలోమీటర్ల వరకు మాత్రమే వారెంటీని పరిమితం చేసింది.

ధరల సవరణ అనంతరం విండ్సార్ బేసిక్ వేరియంట్ ధర రూ.13.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్) చేరింది. మిడ్ లెవల్ ధర రూ.14.99 లక్షలు, టాప్ వేరియంట్ ధర రూ.15.99 లక్షలుగా ఉంది. ఇక ఈ కారు స్పెసిఫికేషన్ల విషయానికొస్తే.. విండ్సార్‌లో 38 బ్యాటరీ ప్యాక్ ఉంది. ఇందులోని మోటార్ 134 బీహెచ్‌పీ శక్తిని, 200 పీక్ టార్క్‌ను విడుదల చేస్తుంది. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే సుమారు 331 కిలోమీటర్లు ప్రయాణించగలదు. కారులో ఎకో, ఎకో ప్లస్, నార్మల్, స్పోర్ట్స్ మోడ్‌లు ఉన్నాయి.




# ఎస్‌బీఐ లఖ్‌పతి ఆర్‌డీ.. లక్ష కావాలంటే నెలకు ఎంత కట్టాలి?

డిపాజిట్లను పెంచుకోవడం కోసం ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'హర్ ఘర్ లఖ్‌పతి' పేరిట రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. మీరు ఎంచుకున్న కాలవ్యవధికి నెలనెలా నిర్ణీత మొత్తం డిపాజిట్ చేసుకుంటూ వెళ్లాల్సిఉంటుంది. సాధారణంగా ఆర్‌డీ అనేది మనం కోరుకున్న మొత్తం రూ.500, రూ.1000.. ఇలా డిపాజిట్ చేసుకోవచ్చు. ఎస్‌బీఐ తీసుకొచ్చిన లఖ్‌పతి ఆర్‌డీ అందుకు భిన్నం. రూ.1 లక్ష - తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ ఇది. అంటే భవిష్యత్‌లో మీకు రూ.5 లక్షలు, రూ.10 లక్షలు.. ఇలా మీకు ఎంత అవసరం అన్న దానిబట్టి నెలనెలా చెల్లించాల్సి ఉంటుంది.

అర్హులు ఎవరు?

లఖ్‌పతి ఆర్‌డీ పథకాన్ని భారతీయ నివాసితులు వ్యక్తిగతంగా గానీ, జాయింట్‌గా గానీ తెరవొచ్చు.

10 ఏళ్లు పైబడిన మైనర్లు సైతం ఆర్‌డీని తెరవొచ్చు. లేదా తల్లిదండ్రులు/ సంరక్షకులు వారి పేరు మీద ఓపెన్ చేయొచ్చు.

మూడేళ్ల నుంచి 10 ఏళ్ల కాలవ్యవధి ఉంటుంది.

నిర్ణీత కాలానికంటే ముందుగానే రూ.5 లక్షల్లోపు విత్‌డ్రా చేస్తే 0.50 శాతం (ప్రిన్సిపల్ అమౌంట్), రూ.5 లక్షలు పైబడి ఉంటే 1 శాతం పెనాల్టీ చెల్లించాలి.

సకాలంలో చెల్లించడంలో విఫలమైతే ప్రతీ రూ.100కు నెలకు రూ.1.50 చొప్పున పెనాల్టీ విధిస్తారు.

వరుసగా ఆరు నెలల పాటు ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించకపోతే ఆ ఖాతాను మూసివేస్తారు. ఆ మొత్తాన్ని చందాదారుడి బ్యాంక్ అకౌంట్‌కు బదిలీ చేస్తారు.


ఎంత కట్టాలి? వడ్డీ ఎంత?

ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం.. రూ.లక్ష పొందాలంటే మూడేళ్ల కాలవ్యవధికి సాధారణ పౌరుడు రూ.2,500 చెల్లించాలి. అదే నాలుగేళ్లయితే నెలకు రూ.1810 చొప్పున చెల్లింపు చేస్తూ వెళ్లాల్సి ఉంటుంది. మూడేళ్లకు 6.75 శాతం చొప్పున వడ్డీ లభిస్తుంది. ఎంచుకున్న వ్యవధిని బట్టి వడ్డీ రేట్లలో మార్పు ఉంటుంది. అదే సీనియర్ సిటిజన్ అయితే మూడేళ్ల కాలానికి రూ.2,480 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీరికి 7.25 శాతం వడ్డీ చెల్లిస్తారు. అంటే 50 బేసిస్ పాయింట్లు అదనంగా లభిస్తుంది. ఎస్‌బీఐ ఉద్యగులకు మరో 50 బేసిస్ పాయింట్లు (7.75 శాతం) అదనపు వడ్డీ చెల్లిస్తారు. రూ.1 లక్ష కావాలంటే నెలకు ఎంతెంత చెల్లించాలో ఈ దిగువ టేబుల్‌లో పరిశీలించొచ్చు..

# డిసెంబరులో భోజన ఖర్చులు పెరిగాయ్

ముంబయి: ఇంట్లో భోజన తయారీ ఖర్చు గత నెలలో పెరిగిందని క్రిసిల్ నివేదిక వెల్లడించింది. టమోటాలు, బంగాళాదుంపల ధరలు పెరగడమే ఇందుకు కారణమని తెలిపింది. డిసెంబరులో శాకాహార థాలీ తయారీ సగటు వ్యయం రూ.31.6 కు చేరింది. 2023 డిసెంబరు నాటి రూ.29.7 కంటే ఇది 6% ఎక్కువ కాగా, 2024 నవంబరు నాటి రూ.32.7 కంటే తక్కువ. మాంసాహార థాలీ ధర వార్షిక ప్రాతిపదికన 12% పెరిగి రూ.63.3కు చేరింది. 2024 నవంబరుతో పోల్చినా 3% పెరిగింది.

శాకాహార భోజనం ప్రియం కావడంలో టమోటాలు, బంగాళాదుంపలు కీలక పాత్ర పోషించాయి. ఏడాది క్రితంతో పోలిస్తే డిసెంబరులో కిలో టమోటాల ధర 24% పెరిగి రూ.47కు, బంగాళాదుంపల ధర 50% పెరిగి రూ.36కు చేరాయి. దిగుమతి సుంకం ప్రభావం వల్ల వంటనూనె ధర 16% పెరగడమూ భారంగా మారింది. వంటగ్యాస్ ధర వార్షికంగా 11% తగ్గడం కాసింత ఉపశమనం కలిగించింది.



మాంసాహార థాలీ విషయానికొస్తే బ్రాయిలర్ చికెన్ ధర 20% పెరిగింది. ఈ థాలీలో 50% వాటా మాంసానిదే కావడం గమనార్హం.

2024 నవంబరుతో పోలిస్తే డిసెంబరులో టమోటా ధరలు 12%తగ్గాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి వీటి సరఫరా పెరిగినందునే, శాకాహార థాలీ ధర 3% తగ్గింది. ఉల్లి ధరలు నెలవారీగా 12%, బంగాళాదుంపల ధరలు 2% తగ్గాయి. నవంబరుతో పోలిస్తే బ్రాయిలర్ చికెన్ ధర 11% పెరగడంతో డిసెంబరులో మాంసాహార థాలీ ధర 3% పెరిగిందని క్రిసిల్ వెల్లడించింది.



# కోహ్లీ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు: యువరాజ్ సింగ్

టీమ్ఇండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ () కొంతకాలంగా టెస్టుల్లో విఫలమవు‌తున్నారు. ముఖ్యంగా ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తీవ్ర నిరాశపర్చారు. అంతకుముందు స్వదేశంలో కివీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోను ఇదే తీరు. ఫలితంగా రెండు సిరీస్‌ల్లో భారత్ )కు పరాభవం ఎదురైంది. ఈక్రమంలోనే రోహిత్, విరాట్ )పై పలువురు మాజీలు, అభిమానుల తీవ్ర విమర్శలు చేస్తున్నారు. జట్టు నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ( వీరిద్దరికి మద్దతుగా నిలిచాడు.

'నావరకైతే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ( ఓటమి కంటే న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ కోల్పోవడం చాలా బాధాకరం. ఎందుకంటే స్వదేశంలో 0-3తో వైట్‌వాష్ అయింది. ఇది ఆమోదయోగ్యం కాదు. ఆస్ట్రేలియాలో గత రెండుసార్లు భారత్ గెలిచింది. ఈసారి ఓడింది. గొప్ప ఆటగాళ్లయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై విమర్శలు చేస్తున్నారు. వారి గురించి చాలా చెడుగా మాట్లాడుతున్నారు. వారిద్దరూ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో రోహిత్, కోహ్లీ కూడా ఉంటారు. సరే.. టీమ్ఇండియా ఓడింది. వారిద్దరూ బాగా ఆడలేదు. దీనికి వారు మనకంటే ఎక్కువగా బాధ పడుతున్నారు.

కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మంచి క్రికెట్ మైండ్ ఉంది. భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ఎలా ముందుకుసాగాలో వారే నిర్ణయించుకోవాలి. బాగా ఆడకపోతే కెప్టెన్ స్వయంగా జట్టు నుంచి బయటకువెళ్లడం గతంలో నేనెప్పుడూ చూడలేదు. తనకంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని రోహిత్ అనుకున్నాడు. ఇది అతని గొప్పతనం. ఓడినా, గెలిచినా అతను గొప్ప కెప్టెన్. రోహిత్ సారథ్యంలో వన్డే ప్రపంచ కప్ ఫైనల్ వరకు వెళ్లాం. టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఇంకా ఎన్నో సాధించాం. ఆటగాళ్లు రాణించనప్పుడు వారి గురించి చెడుగా చెప్పడం సులభం. కానీ వారికి మద్దతుగా నిలవడం చాలా కష్టం. వారి గురించి చెడుగా మాట్లాడటమే మీడియా పని. రోహిత్, విరాట్ నా ఫ్యామిలీ. నా కుటుంబం, సోదరులకు మద్దతుగా నిలవడం నా విధి' అని యువరాజ్ పేర్కొన్నాడు.

# 'గిల్‌కు అంత సీన్ లేదని చెబుతూనే ఉన్నా.. ఎవరూ నా మాట వినలేదు'



ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా 1-3తో ఓటమి పాలైంది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుంచి భారత్ నిష్క్రమించింది. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (10 ఇన్నింగ్స్‌ల్లో 391), నితీశ్‌కుమార్ రెడ్డి (9 ఇన్నింగ్స్‌ల్లో 298) మాత్రమే రాణించారు. మిగతా ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. భవిష్యత్‌లో స్టార్ ఆటగాడు అవుతాడని భావిస్తున్న శుభ్‌మన్ గిల్ (5 ఇన్నింగ్స్‌ల్లో 93) కూడా నిలకడ ప్రదర్శించలేకపోయాడు. ఈనేపథ్యంలో గిల్‌పై భారత మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియా జట్టులో సభ్యుడు కృష్ణమాచారి శ్రీకాంత్ ( విమర్శలు గుప్పించాడు. అతను ఓవర్‌రేటెడ్ ప్లేయర్ అని వ్యాఖ్యానించాడు. జాతీయ జట్టుకు ఆడే అర్హత ఉన్న ఇతర ఆటగాళ్లను సెలక్టర్లు విస్మరిస్తున్నారని పేర్కొన్నాడు.

'శుభ్‌మన్ గిల్ ఓవర్ రేటెడ్ క్రికెటర్ అని నేను ప్రతిసారీ చెబుతూనే ఉన్నాను. కానీ, ఎవరూ నా మాట వినలేదు. గిల్‌కు ఇన్ని అవకాశాలు లభిస్తున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లకు కూడా టెస్టుల్లో ఎక్కువ ఛాన్స్‌లు ఇవ్వకపోవడం కొందరిని ఆశ్చర్యానికి గురిచేయొచ్చు. సూర్యకుమార్ టెస్టుల్లో శుభారంభం లేదు. కానీ, అతను టెక్నిక్, బాగా ఆడే సత్తా ఉన్న ప్లేయర్. కానీ.. మేనేజ్‌మెంట్, సెలెక్టర్లు సూర్యపై వైట్‌బాల్ స్పెషలిస్టు అనే ముద్ర వేశారు. మీరు ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లపై దృష్టిసారించాలి. ఉదాహరణకు రుతురాజ్ గైక్వాడ్ ఫస్ట్ క్లాస్ ... కానీ ... ాయి ... 'ఎ' ... ువ ... ాలి. ... మన్ ... చారి



# రోహిత్, కోహ్లీ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు: యువరాజ్ సింగ్

: టీమ్ఇండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ (%=శీష్ట్రఖ్ వాష్ఘుతీఝు%) కొంతకాలంగా టెస్టుల్లో విఫలమవుతున్నారు. ముఖ్యంగా ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తీవ్ర నిరాశపర్చారు. అంతకుముందు స్వదేశంలో కివీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోను ఇదే తీరు. ఫలితంగా రెండు సిరీస్‌ల్లో భారత్ (%ఎఘఎ ×అఎఋ%)కు పరాభవం ఎదురైంది. ఈక్రమంలోనే రోహిత్, విరాట్ (%ఎఱతీఖ్ ఖశీష్ట్రశ్రీఱ%)పై పలువురు మాజీలు, అభిమానుల తీవ్ర విమర్శలు చేస్తున్నారు. జట్టు నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ (%బఋతీఝయ వాఱఅర్త్రష్ట%) వీరిద్దరికి మద్దతుగా నిలిచాడు.



'నావరకైతే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ (%ాఖూ జం ×చీణ%) ఓటమి కంటే న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ కోల్పోవడం చాలా బాధాకరం. ఎందుకంటే స్వదేశంలో 0-3తో వైట్‌వాష్ అయింది. ఇది ఆమోదయోగ్యం కాదు. ఆస్ట్రేలియాలో గత రెండుసార్లు భారత్ గెలిచింది. ఈసారి ఓడింది. గొప్ప ఆటగాళ్లయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై విమర్శలు చేస్తున్నారు. వారి గురించి చాలా చెడుగా మాట్లాడుతున్నారు. వారిద్దరూ గతంలో ఏం సాధించారో ప్రజలు మర్చిపోయారు. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో రోహిత్, కోహ్లీ కూడా ఉంటారు. సరే.. టీమ్ఇండియా ఓడింది. వారిద్దరూ బాగా ఆడలేదు. దీనికి వారు మనకంటే ఎక్కువగా బాధ పడుతున్నారు.

కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మంచి క్రికెట్ మైండ్ ఉంది. భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ఎలా ముందుకుసాగాలో వారే నిర్ణయించుకోవాలి. బాగా ఆడకపోతే కెప్టెన్ స్వయంగా జట్టు నుంచి బయటకువెళ్లడం గతంలో నేనెప్పుడూ చూడలేదు. తనకంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని రోహిత్ అనుకున్నాడు. ఇది అతని గొప్పతనం. ఓడినా, గెలిచినా అతను గొప్ప కెప్టెన్. రోహిత్ సారథ్యంలో వన్డే ప్రపంచ కప్ ఫైనల్ వరకు వెళ్లాం. టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఇంకా ఎన్నో సాధించాం. ఆటగాళ్లు రాణించనప్పుడు వారి గురించి చెడుగా చెప్పడం సులభం. కానీ వారికి మద్దతుగా నిలవడం చాలా కష్టం. వారి గురించి చెడుగా మాట్లాడటమే మీడియా పని. రోహిత్, విరాట్ నా ఫ్యామిలీ. నా కుటుంబం, సోదరులకు మద్దతుగా నిలవడం నా విధి' అని యువరాజ్ పేర్కొన్నాడు.

# టీమ్ ఇండియాలో దిద్దుబాటు చర్యలు.. బీసీసీఐ కీలక అడుగులు..

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓటమితో టీమ్ ఇండియా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. గత ఎనిమిది టెస్టుల్లో భారత్ ఆరు ఓటములు చవి చూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టు ప్రక్షాళన సీనియర్లైన రోహిత్, కోహ్లీతోనే మొదలుపెట్టనున్నట్లు ప్రచారం జోరందుకొంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కొత్త కార్యదర్శి పదవి చేపట్టనున్న దేవజిత్ సైకియా స్పందించినట్లు తెలుస్తోంది. ఆయన నుంచి కొత్త జట్టు ఎంపికపై సెలక్టర్లకు కఠిన సందేశం వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చీఫ్ సెలక్టర్ అగార్కర్ కొత్త జట్టును ఎంపిక చేసే విషయంలో డోలాయమాన పరిస్థితిని ముగించాలని సూచించినట్లు వార్తలొస్తున్నాయి.

ప్రస్తుత పరిస్థితిపై చర్చించేందుకు బీసీసీఐ ఆదివారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. దీనిలో జట్టు భవిష్యత్తుపై కీలక నిర్ణయాలు ఉండొచ్చని బీసీసీఐ మాజీ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీసీఐ బలహీనంగా కనిపిస్తోందని.. ఈ నేపథ్యంలో బలమైన సందేశం పంపాల్సివుందని తెలిపారు.

"చాలా చెడు సందేశం వెళ్లింది. దేశంలో క్రికెట్‌ను బీసీసీఐ నడపాలి. ఇప్పుడు కొత్త జట్టును ఎంపిక చేయాల్సిన అవసరం ఉంది. సెలక్షన్ కమిటీ బీసీసీఐదే. అందుకే చీఫ్ సెలక్టర్ అగార్కర్‌ను పిలిచి కఠిన సందేశం పంపించాలని చెప్పాలి" అని సదరు మాజీ అధికారి పేర్కొన్నారు.

ఈ సిరీస్‌లో రోహిత్, కోహ్లీ ఘోరంగా విఫలమయ్యారు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో శతకాన్ని తీసేస్తే.. మిగిలిన మ్యాచ్‌ల్లో విరాట్ చేసిన పరుగులు 91. మరోవైపు సిరీస్‌లోని ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి రోహిత్ 6.2 సగటుతో 31 పరుగులు సాధించాడు. తప్పని పరిస్థితిలో చివరి టెస్ట్ నుంచి వైదొలగాడు. ఇక సెప్టెంబర్ నుంచి ఆడిన మొత్తం మ్యాచ్‌లు కలిపి హిట్‌మ్యాన్ 164 రన్స్ మాత్రమే చేశాడు. సిడ్నీ టెస్ట్ జట్టు నుంచి డ్రాప్ అయిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ రిటైర్మెంట్ ఆలోచన లేదని చెప్పడంతో.. స్టార్ల విషయంలో బోర్డు బలహీనంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఈ నేపథ్యంలో సైకియా కఠిన నిర్ణయాలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీకి పంపే జట్టుకు సంబంధించి ప్రాథమిక సభ్యుల జాబితాను 12లోపల సమర్పించాల్సి ఉంది.

# అఫ్గాన్‌దే టెస్టు సిరీస్

## చివరి టెస్టులో జింబాబ్వేపై విజయం

బులవాయో: జింబాబ్వే పర్యటనను అఫ్గానిస్థాన్ ఘనంగా ముగించింది. ఇప్పటికే టీ20, వన్డే సిరీస్‌లను దక్కించుకున్న ఆ జట్టు.. రెండు టెస్టుల సిరీస్‌నూ సోమవారం 1-0తో ఖాతాలో వేసుకుంది. చివరిదైన రెండో టెస్టులో అఫ్గాన్ 72 పరుగుల తేడాతో గెలిచింది. 278 పరుగుల ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 205/8తో అయిదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన జింబాబ్వే.. ఒక్క పరుగూ జోడించకుండానే చివరి రెండు వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో ఎంగరవ (3) రనౌటవగా.. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (53బీ 103 బంతుల్లో 4ఐ4, 1ఐ6) పోరాటానికి రషీద్ ఖాన్ (7/66) తెరదించడంతో అఫ్గాన్ సంబరాల్లో తేలిపోయింది. ఓ ఇన్నింగ్స్‌లో రషీద్‌కివే అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు. తొలి ఇన్నింగ్స్‌లో అఫ్గాన్ 157, జింబాబ్వే 243 పరుగులు చేశాయి. రెండో ఇన్నింగ్స్‌లో అఫ్గాన్ 363 పరుగులకు ఆలౌటైంది. మ్యాచ్‌లో 11 వికెట్లు తీసిన రషీద్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఈ జట్ల మధ్య తొలి టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే.



# పార్వతీదేవిగా కాజల్..



మంచు విష్ణు టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'కన్నప్ప' 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్‌కుమార్ సింగ్ ( దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతుంది. ప్రీతి ముకుందన్ కథనాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాలో ఎంతోమంది అగ్ర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కాజల్ పాత్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె పార్వతీదేవిగా కనిపించనున్నటు పోస్టర్‌తో తెలిపారు.

మొదట ఈ సినిమా ప్రకటించినప్పుడు ప్రభాస్–నయనతారలు శివ పార్వతులుగా కనిపించనున్నారని టాక్ వినిపించింది. తాజాగా కాజల్ పార్వతీదేవిగా కనిపించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో శివుడిగా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ నటించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తయింది. ఇక ఇందులో ప్రభాస్ నంది పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. ఈ చిత్రానికి మోహన్‌బాబు నిర్మాతగా వ్యవహరించడంతోపాటు ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. వేసవి కానుకగా ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. సినిమా టైమింగ్‌లు

# త్రివిక్రమ్‌పై చర్యలేవి?
# 'మా'ను ప్రశ్నించిన పూనమ్‌కౌర్



%నటి పూనమ్ కౌర్ మరోసారి ఎక్స్ వేదికగా దర్శకుడు త్రివిక్రమ్‌ను.. 'మా'ను ఉద్దేశిస్తూ పోస్టు పెట్టారు. 'త్రివిక్రమ్‌పై ఫిర్యాదు చేసి ఎంతో కాలమైంది. కానీ 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) నుంచి ఎటువంటి స్పందన రాలేదు. త్రివిక్రమ్‌పై ఇచ్చిన ఫిర్యాదు విషయంలో 'మా' సంఘం ఆయన్ని ప్రశ్నించలేదు. నా జీవితాన్ని నాశనం చేసి.. ఆరోగ్యాన్ని.. ఆనందాన్ని కోల్పోయేలా చేసిన ఆయనపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. పైగా ఆయన విషయంలో చర్యలు తీసుకోకుండా ఉండేలా ఇండస్ట్రీ పెద్దల నుంచి సహకారం అందుతోంది' అని ఆరోపించారు. సినిమా టైమింగ్‌లు

ఈ ట్వీట్‌పై 'మా' కోశాధికారి, నటుడు శివబాలాజీ స్పందించారు. 'పూనమ్.. మీరు చేసిన ఫిర్యాదు మాకు అందలేదు. గతంలోనూ మీరు ఫిర్యాదు చేసినట్లు 'మా' రికార్డుల్లో లేదు. న్యాయం దక్కాలంటే మీరు 'మా' లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించండి. ఇలా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదు' అని పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు స్పందించాల్సి ఉంది. కాగా, గతంలోనూ పూనమ్ ఎక్స్ వేదికగా త్రివిక్రమ్‌పై పలు సార్లు ఆరోపణలు చేశారు.

# ప్రశాంత్ నీల్ కోసం రెడీ..



గడచిన సంవత్సరం 'దేవర'తో భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడాయన బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్ 2' ) చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుంది. ఈ నెలలోనే తారక్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేయనున్నట్లు సమాచారం. ఈలోగానే ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందనున్న కొత్త సినిమా పట్టాలెక్కనుంది. మైత్రీ మూవీస్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ నెల మూడో వారంలో కర్ణాటకలో తొలి షెడ్యూల్ మొదలు కానుందని తెలిసింది.సినిమా థియేటర్లు

ఎన్టీఆర్ వచ్చే నెలలో సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నారని సినీ వర్గాల నుంచి సమాచారం. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో తారక్ ఇంతకుముందు చేయని శక్తిమంతమైన పాత్రలో సందడి చేయనున్నారు. ఆయనకు జోడీగా రుక్మిణీ వసంత్ కనిపించే అవకాశముంది. ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'డ్రాగన్' కోసం మలయాళ బెస్ట్ యాక్టర్స్



'దేవర' తరవాత 'వార్ 2' 2) షూటింగ్‌లో బిజీ అయ్యారు ఎన్టీఆర్. మరోవైపు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమాకు సంబంధించి రంగం సిద్ధం అవుతోంది. సంక్రాంతి తరవాత రెగ్యులర్ షూటింగ్ మొదలు కాబోతోందని ఇన్ సైడ్ వర్గాల టాక్. ఇందులో ఓ కథానాయికగా 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణి వసంత్ నటిస్తోంది. మరో కథానాయికగా రష్మికని 9 ఎంచుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే మరో రెండు కీలక పాత్రల కోసం ఇద్దరు మలయాళ నటులకు చోటు దొరకిందని తెలిసింది. అందులో ఒకరు బీజూ మీనన్ మరొకరు టొవినో థామస్ మలయాళ ఇండస్ట్రీలో బెస్ట్ యాక్టర్స్‌గా పేరు పొందిన స్టార్లు వీరు. ఈ ఇద్దరి రాకతో ఈ సినిమాకు మరింత వన్నె వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమా థియేటర్లు

ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మైత్రీ మూవీస్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించనున్నాయి. 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో వుంది. 2026 సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్నది చిత్ర యూనిట్ ప్లాన్. ఈ యేడాది ఎన్టీఆర్ నుంచి 'వార్ 2' రాబోతోంది. మరో నాలుగు తరవాత ప్రశాంత్ నీల్ సినిమా వస్తుంది.

# నటుడు విశాల్‌కి ఏమైంది?
# ఎందుకిలా మారిపోయాడు?..

'పందెం కోడి', 'భరణి', 'పొగరు', 'డిటెక్టివ్' తదితర సినిమాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు విశాల్. పుట్టింది తెలుగు ఫ్యామిలీలో అయిన తమిళనాడులో పెరగడంతో అక్కడే హీరోగా సెటిల్ అయిపోయాడు ఈ కుర్ర హీరో. అయితే విశాల్ ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఆయన మీడియా ముందుకి రాగా.. అతడి మొహం వాచి ఉండడం.. చేతులు వణకడం చూసి అభిమానులు కంగారుపడుతున్నారు.



దర్శకుడు సుందర్ సీ దర్శకత్వంలో విశాల్ హీరోగా వచ్చిన చిత్రం 'మదగజరాజ'. 2012లో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఇప్పటివరకు విడుదలకు నోచుకోలేదన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను 12 ఏండ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ సినిమాను ప్రమోట్ చేసేందుకు విశాల్ బయటకు వచ్చాడు.

# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను..
# మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్



ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి . ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది.

అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# మణిరత్నం సినిమాకి బాలకృష్ణ కూతురు
# ఎందుకు నో చెప్పిందంటే.?

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహరాజ్ ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' )షోకి డాకు మహరాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా..



బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకొచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకొచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకొచ్చాడు.

# నోరూరించే పింక్ పనీర్ టిక్కా

పనీర్ టిక్కా అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టంగా తింటారు. ఈ టేస్టీ వెజిటేరియన్ డిష్ దేశ క్యూజిన్‌లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. పనీర్ టిక్కా టేస్టీగా ఉండటమే కాకుండా తయారుచేయడం కూడా చాలా సులభం కావడంతో మహిళలు ఏ సందర్భమైనా దీన్ని ఇట్టే చేసేస్తుంటారు.




ఇక ఇటీవల చెఫ్ నటాషా గాంధీ పింక్ పనీర్ టిక్కాను ఇంట్లో ఎలా తయారుచేసుకోవచ్చో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేయగా ఇప్పుడా క్లిప్ నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ పనీర్ టిక్కా రెసిపీ అందంగా కనిపించడమే కాదు ఎంతో రుచికరంగా, అద్భుతమైన స్టార్టర్ డిష్‌గా ఆకట్టుకుంటుందని ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు.

# మధుమేహులకు మేలైన స్నాక్స్ ఇవే..!

దేశీ స్నాక్స్ మంచి ఫ్లేవర్‌తో పాటు పలు వెరైటీల్లో కోరుకున్న రుచుల్లో లభిస్తాయి. రకరకాల ఫుడ్ ఆప్షన్లు ఉన్నా ఆరోగ్యానికి మేలు చేసే స్నాక్స్‌ను ఎంపికచేసుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా మధుమేహులకు సరైన స్నాక్స్ ఎంచుకోవడం కష్టం. అయితే ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉండే ఆహార పదార్ధాలను మధుమేహులు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూనే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్ధాలను ఎంపిక చేసుకోవాలి. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూ, సరైన పోషకాలతో కూడిన ఐదు సులభమైన స్నాక్స్‌ను పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ముఖ్యంగా చిక్‌పీ ఛాట్ ఎంతో టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.

శనగలతో చాట్ మసాలా తీసుకోవడం ద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ నిలకడగా ఉండటంతో పాటు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఇందులో ఆనియన్స్, టమాట, కీరా దోస, స్వీట్ కార్న్ వంటివి అవసరమైన పోషకాలను, యాంటీఆక్సిడెంట్స్‌ను అందించడమే కాకుండా చాట్‌ను లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చేస్తాయి. ఇక వెజిటబుల్ ఉప్మా, స్ప్రౌటెడ్ మూంగ్ సలాడ్, స్టఫ్డ్ బెల్‌పెప్పర్స్, ఫ్లాక్స్ సీడ్స్‌తో కుకుంబర్ రైతా వంటి స్నాక్స్‌ను తీసుకోవచ్చు.

# వ్యాయామంతో నిద్రలేమికి చెక్ :

## వారానికి ఎన్ని గంటలు వ్యాయామం చేయాలంటే..!

శారీరకంగా చురుకుగా ఉండే వారు మెరుగ్గా నిద్రిస్తారని నూతన అధ్యయనం వెల్లడించింది. వారానికి రెండు, మూడు సార్లు కనీసం గంట పాటు వ్యాయామం చేస్తే చాలు కంటి నిండా కునుకుతీసేందుకు సరిపోతుందని పరిశోధకులు తెలిపారు. శారీరకంగా చురుకుగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభాను ఇన్‌సోమ్నియా పట్టిపీడిస్తోందని, ఇదే నిద్ర లేమికి ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు.



ఇన్‌సోమ్నియాతో ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని పేర్కొన్నారు. ఇక నిద్రలేమితో గుండె పోటు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. శారీరకంగా చురుకుగా ఉండేవారిలో నిద్రలేమి సమస్య ఉండదని పలు సర్వేలు వెల్లడించినా అయితే ఎంతవేర వ్యాయామం సరైన నిద్రకు అవసరమనే దానిపై తాజా అధ్యయనం దృష్టి సారించింది.

ఈ సర్వేలో భాగంగా ఐస్‌ల్యాండ్‌లోని రెజవిక్ యూనివర్సిటీ నేతృత్వంలో యూరప్‌కు చెందిన పరిశోధకులు 4,399 మందికి సంబంధించిన డేటాను విశ్లేషించారు. శారీరకంగా చురుకుగా ఉండే వారిలో ఇన్‌సోమ్నియా లక్షణాలతో పాటు నిద్రలేమి సమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఈ అధ్యయనం గుర్తించింది. పలు ఐరోపా దేశాలకు చెందిన వీరిని పదేండ్ల పాటు పరిశీలించిన అనంతరం ఈ నిర్ధారణకు వచ్చారు.

# నిద్రలేమితో హైబీపీ ముప్పు

రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రిస్తే క్రమంగా అధిక రక్తపోటుకు దారితీసే ముప్పు పొంచిఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ వార్షిక శాస్త్రీయ సెషన్‌లో పరిశోధకులు తమ నివేదికను సమర్పించారు. 2000 జనవరి నుంచి 2023 మే మధ్య చేపట్టిన 16 అధ్యయనాల గణాంకాలను విశ్లేషించి ఈ వివరాలను నిగ్గుతేల్చారు.



గతంలో హైబీపీ నేపథ్యంలేని ఆరు దేశాలకు చెందిన 10,44,035 మందిలో హైపర్‌టెన్షన్‌ను గుర్తించారు. వయసు, లింగబేధం, విద్యార్హతలు, బీఎంఐ, స్మోకింగ్ వంటి అంశాలతో సంబంధం లేకుండా నిద్రలేమి బీపీకి కారణమవుతుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు. రోజుకు ఐదు గంటల కన్నా తక్కువ నిద్రించే వారిలో బీపీ ముప్పు 11 శాతం అధికంగా ఉండగా, రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారిలో బీపీ ముప్పు 7 శాతం పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు.

రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారని, ఇలా చేయడం మీ గుండెకు కూడా మేలు చేస్తుందని అధ్యయన పరిశోధకులు, ఇరాన్‌లోని టెహ్రాన్ హార్ట్ సెంటర్ కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవే హొసెని చెప్పారు. మధుమేహం, స్మోకింగ్ అలవాటున్న వారిలో మధుమేహ ముప్పు 20 శాఊతం అధికమని వివరించారు.

# వేసవిలో దాహార్తి తీరేందుకు

# ఈ సూపర్ ఫ్రూట్స్ బెస్ట్

మండే ఎండల్లో ఎంత నీరు తాగినా దాహార్తి తీరదు. వేసవిలో శరీరం హైడ్రేషన్ కోల్పోకుండా చూసుకోవడం కీలకం. నీరు అధికంగా ఉండే పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు డీహైడ్రేషన్ బారినపడకుండా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



అధికంగా నీరు ఉండే పండ్ల రసాలు, స్మూతీలు, స్నాక్స్ ను ఎంచుకోవడం మేలని సూచిస్తున్నారు. వేసవిలో సూపర్‌ఫ్రూట్‌గా వాటర్‌మెలన్ తీసుకోవచ్చు. ఇందులో దాదాపు 90 శాతం నీరు ఉండటంతో వేసవిలో ఈ పండును తీసుకోవడం పోషకాల పరంగా, వివిధ వ్యాధుల ముప్పును నివారించేందుకూ ఉపకరిస్తుంది. వాటర్‌మెలన్‌లో ఉండే అమినో యాసిడ్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇక ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియంట్స్, ఫైబర్, విటమిన్ సీ, మాంగనీస్, పోలేట్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే స్ట్రాబెర్రీస్‌ను కూడా సమ్మర్ ఫ్రూట్స్‌లో భాగంగా తీసుకోవచ్చు. ఇవి చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించడంతో పాటు జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరిస్తాయి. ఇక సమ్మర్‌లో తీసుకోవాల్సిన ఐదు ఫ్రూట్స్‌ను పరిశీలిస్తే..

# సెంచరీ కొట్టాలంటే.

వయసు సెంచరీ కొట్టాలంటే.. ఏజ్ యాభైదాటాక కొన్ని ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు అలవాటైన ఆహార నియమాలే కొనసాగిస్తానంటే.. అరవైలోనే ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుంది. డెబ్బయ్ దాటకుండానే రనౌట్ అయ్యే ప్రమాదమూ ఉంది. యాభై ఏండ్లు దాటాక జీర్ణశక్తి కాస్త మందగిస్తుంది. శరీర పోషక అవసరాలూ మారుతుంటాయి. మలివయసులో ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని రకాల ఆహార పదార్థాలను దూరంగా ఉంచడం ఎంతైనా మంచిది. అవేంటంటే..



%వేపుళ్లు వద్దు: వయసులో హాఫ్ సెంచరీ కొట్టాక.. రోజువారీ ఆహారంలో వేపుళ్ల కోసం వేయించుకు తినడం మానేయాల్సిందే! పండుగకో పబ్బానికో రుచి చూడొచ్చు కానీ, ప్రతిరోజూ కరకరలాడే వేపుళ్లు తింటే ప్రమాదమే! వాటిలో ఉండే నూనె శరీరానికి మంచిది కాదు. పైగా పొట్టలో కొలెస్ట్రాల్ కూడా పేరుకుపోతుంది. అంతగా తినాలి అనుకుంటే.. ఎయిర్ ఫ్రయిర్‌లో గానీ, ఓవెన్‌లో గానీ తయారుచేసుకుంటే కాస్త మంచిది!

చక్కెరకు చెక్: జ్యూస్, గ్రీన్ టీ, బలవర్ధకం.. లాంటి లేబుల్స్ చూసి అవి ఆరోగ్యవంతమైనవి అనుకొని మోసపోతుంటాం. నిజానికి చూడాల్సింది అందులోని చక్కెర శాతం. అవి నడివయసుకు మంచివి కావు. చక్కెరకు చెక్ పెడితే గానీ, కొలెస్ట్రాల్‌కు కామా పడదు!

చాపల్యం చాలు: యాభై ఏండ్లు వచ్చే వరకు ఆస్వాదించిన రుచులు చాలు. జిహ్వా చాపల్యాన్ని ఎంత వదులుకుంటే అంత ఆరోగ్యం. రుచుల కోసం ప్యాకేజ్డ్ ఫుడ్‌కు అలవాటుపడితే చేటు తప్పదు. వీటిలో కనిపించకుండా చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని హిడెన్ షుగర్ అంటారు. వీటి బదులు తాజా పండ్లు తినడం మంచిది.

మందుకు నో: వయసు పెరుగుతున్న కొద్దీ.. మద్యం వల్ల కలిగే దుష్ఫలితాలూ పెరుగుతాయి. మద్యంతో కాలేయం మీద ఒత్తిడి పెరుగుతుంది. యాభయ్యో పుట్టినరోజు నాడు డ్రింకింగ్ హ్యాబిట్‌కు స్వస్తి పలకండి.

ఉప్పు ముప్పు: రోజువారీ ఆహారంలో 2300 మిల్లీగ్రాములకు మించి ఉప్పు ఉండకూడదన్నది నిపుణుల మాట. కానీ, మనం అంతకు ఎన్నో రెట్లు లాగించేస్తుంటాం. నడివయసులో వచ్చే అధిక రక్తపోటు లాంటి సమస్యలను ఉప్పు తీవ్రతరం చేస్తుంది. వీలైనంత వరకు ఉప్పు తగ్గించడం అత్యవసరం అని గుర్తించండి.

# ఈ ఆహారంతో కిడ్నీలు పదిలం

కిడ్నీలను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పోషకాలతో నిండిన సమతులాహారం కీలకం. ఆహార నియమాల్లో చిన్నపాటి మార్పులతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సోడియం, ఫాస్ఫరస్, పొటాషియంతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవడం కిడ్నీలపై అదనపు భారం మోపుతుంది. ఇతర కాంప్లికేషన్స్ తలెత్తకుండా ఈ తరహా ఆహారాన్ని తగిన మోతాదు మించకుండా చూసుకోవాలి.



అధిక ప్రొటీన్ ఆహారం కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాలపై పనిభారం పెంచుతుంది. ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్ల కిడ్నీ పనితీరుకు ఊతమిస్తాయి. పండ్లు, కూరగాయలతో పాటు తృణధాన్యాలను తీసుకోవడం, బీపీ, శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతో కిడ్నీ పనితీరు మెరుగవుతుంది.

విటమిన్స్, మినరల్స్‌తో కూడిన ఆహారం కిడ్నీలకు మేలు చేయడంతో పాటు రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపకరిస్తాయి. ఇవి వాపు ప్రక్రియ నివారించి, రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పోషకాహారంతో పాటు సమతులాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి పండ్లలో ముఖ్యంగా జామ, యాపిల్, పియర్, వపాయ, పైనాపిల్ తీసుకోవాలని చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఇక ఐరన్, విటమిన్ కే వంటి కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలకూర, కేల్ వంటి ఆకుకూరలు తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఫిష్, తోఫు వంటి లీన్ ప్రొటీన్ కిడ్నీ ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు. ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇ

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy